## జర్నలిస్టులు కావలెను

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక గత 15 సంవత్సరాలుగా పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు కావలెను.



APTEL /25/A2478

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

గుంటూరు | సంపుటి : 02 సంచిక : 239 శుక్రవారం 08- 05 - 2026 పేజీలు : 4 వెల. 2/-



## రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో
- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జ్‌లు
- నియోజక వర్గ ఇన్‌చార్జ్‌లు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349





## వేటాడి వేటాడి చంపేస్తాం...

## ఉగ్రవాదుల గుండెల్లో వణుకు పుట్టించిన

# ఆపరేషన్ సింధూర్

అమాయక పర్యాటకుల ప్రాణాలు తీసిన ఉగ్రవాదులకు భారత్ ఇచ్చిన గట్టి సమాధానం ఆపరేషన్ సింధూర్. సరిగ్గా ఏడాది క్రితం శత్రువుల గుండెల్లో వణుకు పుట్టిస్తూ సరిహద్దు అవతల సైన్యం జరిపిన మెరుపు దాడులు భారత సత్తాను ప్రపంచానికి చాటి చెప్పింది.

భారత సైనిక చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఆపరేషన్ సింధూర్‌కు నేటితో ఏడాది పూర్తయింది. సరిహద్దు అవతల ఉగ్రవాదమే ఊపిరిగా బతుకుతున్న శక్తులపై భారత్ జరిపిన ఈ మెరుపు దాడి ప్రపంచ దేశాలకు మన దేశ సత్తాను చాటి చెప్పింది. ఏడాది పూర్తవుతున్న సందర్భంగా భారత సైన్యం, వైమానిక దళం విడుదల చేసిన సరికొత్త వీడియోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

### ఆ రక్తపు గాయానికి సింధూర్ ప్రతీకారం

ఈ ఆపరేషన్ వెనుక ఉన్న నేపథ్యం అత్యంత విషాదకరమైనది. 2025 ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ సమీపంలో ఉన్న బైసారన్ లోయలో ఉగ్రవాదులు చేసిన కిరాతకం దేశాన్ని ఉలిక్కిపడేలా చేసింది. పర్యాటక ప్రాంతమైన ఆ లోయలో అమాయక ప్రజలను వారి మతం అడిగి మరీ 26 మందిని కాల్చి చంపారు. పసిపిల్లలు, మహిళల కళ్లెదుటే వారి కుటుంబ సభ్యులను కాల్చివేసిన ఆ ఉగ్రవాదుల అరాచకానికి సమాధానంగా.. భారత ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్‌కు నాంది పలికింది. సరిగ్గా గత ఏడాది మే 7న ఈ ఆపరేషన్ ప్రారంభమైంది.

### సైన్యం హెచ్చరిక

ఈ సందర్భంగా విడుదలైన వీడియోలలో భారత సైన్యం స్పష్టమైన సందేశాన్ని ఇచ్చింది. "ప్రతి ఉగ్రవాదిని, వారి వెనుక ఉన్న సూత్రధారులను భారత్ గుర్తించి తీరుతుంది.. వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు అంటూ హెచ్చరించింది. వైమానిక దళం విడుదల చేసిన వీడియోలో భారత్ దేనినీ క్షమించదు అనే నినాదం హైలైట్‌గా నిలిచింది. ఈ వీడియోలలో సైనిక దళాల సమీకరణ, అత్యాధునిక యుద్ధ విమానాల గర్జనలు, ఉగ్రవాద స్థావరాలను క్షిపణులతో ఛేదించే దృశ్యాలు భారతీయులలో దేశభక్తిని నింపుతున్నాయి.

### వ్యూహాత్మక విజయం

గత ఏడాది మే 7న పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద శిబిరాలపై మన దళాలు విరుచుకుపడ్డాయి. ఆర్మీ, ఎయిర్ ఫోర్స్ మధ్య ఉన్న అద్భుతమైన సమన్వయం ఈ మిషన్ సక్సెస్‌లో కీలక పాత్ర పోషించింది. జనసంచారం లేని ప్రాంతాల్లో ఉన్న ఉగ్రవాద మౌలిక సదుపాయాలను మాత్రమే లక్ష్యంగా చేసుకుని ఎటువంటి పౌర నష్టం జరగకుండా అత్యంత కచ్చితత్వంతో దాడులు నిర్వహించారు. ఈ దాడులలో డ్రోన్ టెక్నాలజీ, సాటిలైట్ ఇమేజింగ్‌ను సమర్థవంతంగా ఉపయోగించారు. తాజాగా సైన్యం విడుదల చేసిన సాటిలైట్ చిత్రాలు ఉగ్రవాద శిబిరాలు ఏ స్థాయిలో ధ్వంసం అయ్యాయో స్పష్టం చేస్తున్నాయి.

### బాధితులకు దక్కిన న్యాయం

పహల్గామ్ దాడుల వల్ల మానసిక క్షోభకు గురైన బాధితులకు ఈ ఆపరేషన్ ఒక ఊరటను ఇచ్చింది. శత్రువు దేశంలోకి చొరబడి మరీ దాడి చేయడం ద్వారా భారత్ తన ప్రజల రక్షణ కోసం ఎంతటి సాహసానికైనా సిద్ధమని నిరూపించింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. "ఆపరేషన్ సింధూర్ ద్వారా మన సైనికులు ప్రదర్శించిన ధైర్యసాహసాలు అసమానమైనవి. ఉగ్రవాదంపై మనది జీరో టాలరెన్స్ పాలసీ అని పునరుద్ఘాటించారు.

మాజీసైనికుడు రెడ్డి శ్రీనివాస వర ప్రసాద్ యొక్క ప్రత్యేక కథనం..
ఆంధ్ర రాష్ట్ర త్రి దళ మాజీసైనికుల సంక్షేమ లీగ్ అధ్యక్షులు
నరాలశెట్టి వారి పాలెం, బాపట్ల
ముఖ్యాలయం

## పశ్చిమబెంగాల్ గవర్నర్ సంచలన నిర్ణయం..

# అసెంబ్లీ రద్దు



**కోల్‌కతా, మే 07 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** పశ్చిమ బెంగాల్ అసెంబ్లీని ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్.ఎన్. రవి గురువారం రద్దు చేశారు. ముఖ్యమంత్రి పదవికి తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మమతా బెనర్జీ రాజీనామా చేయకపోవడంతో.. గవర్నర్ ఈ నిర్ణయం తీసుకున్నారు. బెంగాల్‌లో శనివారం కొత్త ప్రభుత్వం కొలువుదీరనుంది. శుక్రవారం బీజేపీ శాసనసభాపక్షం సమావేశం కానుంది. ఈ సమావేశంలో శాసనసభాపక్ష నేతను ఎమ్మెల్యేలు ఎన్నుకోనున్నారు. అసెంబ్లీ రద్దుతో మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని గవర్నర్ రవి బర్తరఫ్ చేసినట్లు అయింది. 294 స్థానాలు ఉన్న పశ్చిమ బెంగాల్ అసెంబ్లీకి రెండు విడతలుగా ఎన్నికలు జరిగాయి. మే 4వ తేదీన ఈ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో అధికారాన్ని బీజేపీకి ఓటర్ కట్టబెట్టాడు. దీంతో సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే స్పష్టమైన మెజార్టీ ఓటర్ ఇచ్చారు.
దీంతో ముఖ్యమంత్రి ప్రమాణ

2 లో

## తమిళనాడు గవర్నర్ వైఖరిపై

## కాంగ్రెస్ ఆగ్రహం..



**చెన్నై,మే 07 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** తమిళనాడులో ప్రభుత్వం ఏర్పాటు అంశం ఇప్పుడు రాజ్యాంగ సంక్షోభానికి దారితీస్తోంది. అత్యధిక స్థానాలు సాధించిన ఎంఖ అధినేత విజయ్‌ను ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించడంలో గవర్నర్ ఆలస్యం చేస్తుండటాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ పోరుబాట పట్టబోతోంది. గవర్నర్ వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, రేపు రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు పిలుపునిచ్చింది. లోక్ భవన్ ముట్టడి.. జిల్లాల్లో ధర్నాలు తమిళనాడు కాంగ్రెస్ కమిటీ (ంచీజజ) గవర్నర్ నిర్ణయాన్ని నిరసిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. రేపు చెన్నైలోని గవర్నర్ అధికారిక నివాసం (లోక్ భవన్)ను ముట్టడించాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చింది. కేవలం చెన్నైలోనే కాకుండా, రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో భారీ ఎత్తున ధర్నాలు నిర్వహించాలని నిర్ణయించింది. ప్రజలు ఇచ్చిన తీర్పును గవర్నర్ కాలరాస్తున్నారని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కాంగ్రెస్ ఈ నిరసనలకు శ్రీకారం చుట్టింది.

2 లో

## ఐ అండ్ పీఆర్ శాఖపై సీఎం ఆగ్రహం

**అమరావతి, మే 07 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** సమాచార పౌర సంబంధాల శాఖపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వద్ద ఐ అండ్ పీఆర్ వ్యవస్థ సరిగా పనిచేయకుండా కేవలం ఓ ఆభరణంలా తయారైందని సీరియస్ అయ్యారు. ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లేలా సోషల్ మీడియా



2 లో

## ఏపీకి ఎవరొస్తున్నారో తెలుసా'?..

# లోకేశ్ ఆసక్తికర పోస్ట్

**అమరావతి, మే 07 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** సోషల్ మీడియా ఎక్స్‌లో మంత్రి నారా లోకేశ్ ఓ ఆసక్తికర వీడియోను పోస్ట్ చేశారు. 'ఏపీకి ఎవరు వస్తున్నారో తెలుసా..?' అంటూ ఓ వీడియోను పోస్ట్ చేశారు. " అంటూ వీడియోను పోస్ట్ చేసిన లోకేశ్..

2 లో




గుంటూరు, ప్రకాశం, విజయవాడ, కాకినాడ, అనంతపూర్, కడప ఎడిషన్లతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న క్రైం కౌంటర్ దినపత్రికలో వ్యాపార ప్రకటనలకు సంప్రదించండి. 9849707349

## పశ్చిమబెంగాల్ గవర్నర్ సంచలన నిర్ణయం.. అసెంబ్లీ రద్దు

స్వీకార కార్యక్రమానికి బీజేపీ అగ్రనేతలు ముహూర్తం ఖరారు చేశారు. మే 9వ తేదీ ఉదయం10 గంటలకు ప్రతిష్టాత్మక బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగుతుందని పశ్చిమ బెంగాల్ బీజేపీ చీఫ్ సమీక్ భట్టాచార్య ప్రకటించారు.

మరోవైపు ముఖ్యమంత్రి అభ్యర్థిపై పలువురి పేర్లు తెరపైకి వచ్చాయి. అయితే టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీపై ఘన విజయం సాధించిన సువేందు అధికారిని ముఖ్యమంత్రిగా నియమిస్తారనే ప్రచారం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతోంది.

ఇంకోవైపు ఈ ఎన్నికల్లో ఓటమి పాలవడంతో ఎన్నికల సంఘంపై మమతా బెనర్జీ తీవ్ర ఆరోపణలు చేశారు. అసలు విలన్ ఈసీ అంటూ మండిపడ్డారు. ముఖ్యమంత్రి పదవికి తాను రాజీనామా చేసే ప్రసక్తే లేదంటూ ఆమె భీష్మించుకున్నారు.

బెంగాల్ అసెంబ్లీ కాలపరిమితి నేటితో (గురువారం) ముగియనుంది. అయినా సీఎం పదవికి మమతా బెనర్జీ రాజీనామా చేయకపోవడంతో గత ప్రభుత్వాన్ని రద్దు చేస్తున్నట్లు గవర్నర్ ఆర్.ఎన్.రవి ప్రకటించారు.

## తమిళనాడు గవర్నర్ వైఖరిపై కాంగ్రెస్ ఆగ్రహం.. రేపు లోక్‌భవన్ ముట్టడికి పిలుపు

గవర్నర్ వైఖరిపై కాంగ్రెస్ ఫైర్

గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ తీరు కేవలం కాలయాపన చేయడమేనని కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు. 108 సీట్లతో అతిపెద్ద పార్టీగా ఉన్న ఎఖకి, కాంగ్రెస్ (5 సీట్లు) వామపక్షాల మద్దతు కలిపితే మెజారిటీకి చేరువలో ఉన్నామని, ఈ తరుణంలో ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించకపోవడం వెనుక రాజకీయ కుట్ర ఉందని ఆరోపిస్తున్నారు. 'ప్రజలు మార్పును కోరుకున్నారు, కానీ గవర్నర్ మాత్రం ఢిల్లీ ఆదేశాల కోసం ఎదురుచూస్తున్నారు' అని కాంగ్రెస్ నేతలు విమర్శించారు. ఉద్రిక్తంగా మారిన పరిస్థితులు

కాంగ్రెస్ పిలుపుతో తమిళనాడులో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఇప్పటికే ఎఖ కార్యకర్తలు ఆందోళనలో ఉండగా, ఇప్పుడు కాంగ్రెస్ కూడా తోడవడంతో రాష్ట్రంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. సీపీఎం, సీపీఐ పార్టీలు కూడా ఈ ఆందోళనలకు మద్దతు ఇచ్చే అవకాశం కనిపిస్తోంది. అతిపెద్ద పార్టీగా ఉన్న టీవీకే అధినేత విజయ్‌ను వెంటనే ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారానికి ఆహ్వానించాలని కాంగ్రెస్, వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. గవర్నర్ వ్యవస్థను ఉపయోగించుకుని బీజేపీ రాష్ట్రంలో అస్థిరత సృష్టించాలని చూస్తోందని.. అందుకోసమే, రేపు ఉదయం నుంచే తమిళనాడులోని అన్ని ప్రధాన పట్టణాల్లో కాంగ్రెస్ శ్రేణులు రోడ్ల మీదకు రానున్నాయని కాంగ్రెస్ ప్రకటించింది.

## ఐ అండ్ పీఆర్ శాఖపై సీఎం ఆగ్రహం

ఇన్‌ఫ్లూయెన్సర్లను ఎందుకు ఉపయోగించుకోవడం లేదని ప్రశ్నించారు. స్థానికంగా ఉండే ఇన్‌ఫ్లూయెన్సర్ల సాయంతో చేస్తున్న మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లేలా చూడాలని దిశానిర్దేశం చేశారు. అభివృద్ధిని అడ్డుకునేలా అధికారుల తీరు ఉండొద్దు..

కొందరు అధికారుల పనితీరు అభివృద్ధిని అడ్డుకునేలా ఉండటం సరికాదని సీఎం చంద్రబాబు హితబోధ చేశారు. పోడు వ్యవసాయాన్ని అడ్డుకుంటామంటే అరకులో కాఫీ పంట ఉంటుందా..? అని నిలదీశారు. అధికారులు మారి అభివృద్ధికి ఊతం ఇవ్వాలని హితవు పలికారు. కొందరు అధికారుల సర్వీసులను ఎందుకు అమల్లోకి తీసుకోవడం లేదని నిలదీశారు. ఇది డబల్ ఎడ్జి వెపన్ అటు ఇటు వాడుతారని.. అలాంటప్పుడు వాటిని సరిగా ఎందుకు కౌంటర్ చేయట్లేదని ప్రశ్నించారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ ఈరోజు (గురువారం) సచివాలయంలో జరుగుతోంది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు.

కలెక్టర్‌ల మధ్య, జిల్లాకు జిల్లాకు మధ్య పోటీ ఉండాలని సీఎం సూచించారు. ఇన్నోవేటివ్ ఐడియాలు తీసుకువస్తే అధికారులను మెంటర్‌గా నియమిస్తామని చెప్పుకొచ్చారు. ఎంతవేగంగా పనులు చేస్తే అంతేవేగంగా ఫలితాలు వస్తాయని సూచించారు. ప్రతి ఫైలులోని సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. కలెక్టర్లు రిజల్ట్ ఓరియెంటేషన్‌తో పనిచేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

## రాజారావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన... ఏపీ చర్మకారుల సేవా సంఘం.




క్రోసూరు... ఏపీ చర్మకారుల సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుల్ల రాజారావు పుట్టినరోజు సందర్భంగా గురువారం మంగళగిరిలోని రాష్ట్ర కార్యాలయంలో బోకే ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఏపీ చర్మకారుల సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి సేవా రత్న గార్లపాటి దాసు. పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిలకా భాస్కరరావు. పెదకూరపాడు నియోజకవర్గము కన్వీనర్ కంచర్ల అచ్చితరావు. పల్నాడు జిల్లా జీవీఎంసీ మాజీ సభ్యులు పెద్దేటి పౌలేష్. యాసారపు బాబు. బోల్ల సుధారాణి. ఈ సందర్భముగా గార్లపాటి దాసు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో చర్మకారులకు డప్పు కళాకారులకు వారి అభివృద్ధి కొరకు ప్రభుత్వము నుండి వారికి లోన్లు మరియు షెడ్లు ఇప్పించినారు అప్పటినుండి ఇప్పటివరకు నిరంతరం కృషి చేస్తూనే ఉన్నారు. కూటమి ప్రభుత్వం వారు ఆయన సేవలను గుర్తించి రాష్ట్రం తరఫున పద్మశ్రీ అవార్డు ఇప్పించుటకు కేంద్రానికి లేఖ పంపించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ను పత్రికల ద్వారా కోరినారు

## ఏపీకి ఎవరొస్తున్నారో తెలుసా'?.. లోకేశ్ ఆసక్తికర పోస్ట్

అందులో నీట్‌గా టక్ వేసుకుని, ట్రెండీ కళ్లజోడు పెట్టుకుని.. న్యూ లుక్‌లో రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్(బుల్లెట్) డ్రైవ్ చేసుకుంటూ వెళ్తున్నట్లు కనిపించారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. మంత్రి లోకేశ్ లుక్‌ను పరిశీలించిన నెటిజన్లు ఏపీకి ఎవరు వస్తున్నారో కనిపెట్టేశారు. రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌కు రాబోతున్నట్లు అంచనా వేశారు.

ఏపీకి రాయల్ ఎన్‌ఫీల్డ్.. బుధవారం నాడు(నిన్న) ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన 17వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు(ఎస్ఐపీబీ) సమావేశంలో భారీగా పెట్టుబడులకు ఆమోదముద్ర వేసింది. అందులో రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు కూడా ఎస్ఐపీబీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తిరుపతిలో రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ రూ. 2,500 కోట్లతో మోటర్ సైకిల్ తయారీ పరిశ్రమను ఏర్పాటు చేయనుంది. ఈ క్రమంలో రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ ఏపీకి రాబోతోందంటూ ఇన్‌డైరెక్ట్‌గా ఎక్స్‌లో మంత్రి లోకేశ్ పోస్ట్ చేశారు. ఈ పోస్ట్ నెటిజన్లను ఆకట్టుకుంటోంది.

## ఎమ్మెల్యేగా పోటీ చేస్తా బంపర్ మెజారిటీతో గెలుస్తా కొమ్మలపాటి సాయి సుధాకర్



పల్నాడు జిల్లాలో తెలుగుదేశం పార్టీ అధిష్టానం రాబోయే ఎన్నికల్లో సీటీ కేటాయించిన నియోజకవర్గంలో బంపర్ మెజారిటీతో బంపర్ విజయం సాధిస్తానని జూనియర్ కొమ్మాలపాటి సాయి సుధాకర్ గురువారం అన్నారు. అసలే రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం తండ్రికి ధర్మదాతగా మంచివాడిగా ప్రజల్లో మంచి చరిష్మాగల నాయకుడిగా ఉన్న కొమ్మాలపాటి ఆయన తనయుడుగా ధర్మదాతగా అనతి కాలంలో పేరు సంపాదించారు కొమ్మాలపాటి సాయి సుధాకర్ . పల్నాడు జిల్లాలో రాబోయే ఎన్నికల్లో అధిష్టానం ఏ నియోజకవర్గం లోనైనా తెలుగుదేశం పార్టీ సీటు కేటాయిస్తే తప్పకుండా పోటీ చేసి గెలుస్తానని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొమ్మలపాటి శ్రీధర్ తనయుడు సాయి సుధాకర్ ధీమా వ్యక్తం చేశారు. యువకుడిగా అతను రాజకీయాల్లోకి ప్రవేశించి ప్రజల మనలను పొందుతున్నారు . రాబోయే ఎన్నికల్లో ఏదో ఒక నియోజకవర్గ నుండి గట్టి పోటీ ఇస్తానని తప్పకుండా గెలుస్తానని తెలియజేశారు పల్నాడు జిల్లా ప్రజలలో తండ్రి కొమ్మలపాటి కున్న చరిష్మా చూస్తే సాయి కచ్చితంగా ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుస్తాడు అంతేకాకుండా మంత్రి కూడా అవుతాడని ప్రజలు సైతం అంటున్నారు తండ్రి బాటలోనే తనయుడు ధర్మదాతగా ముద్ర పడుతున్నాడు . ఈరోజు గుంటూరు బండ్లమూడి గార్డెన్స్ లో పెదకూరపాడు నియోజకవర్గానికి చెందిన నూతక్కి బాలస్వామి మనవరాలు నూతన వస్త్ర బహుకరణకు హాజరై చెందాలని దీవించారు కొమ్మాలపాటి సాయి అతని తల్లి కొమ్మాలపాటి మాధవి లత .

## ధర్మదాత కొమ్మాలపాటి దారిలోనే జూనియర్ కొమ్మలపాటి




: క్రైంకౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ : దాన కర్ణుడు అపర భగీరథుడు ధర్మదాత రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కొమ్మలపాటి శ్రీధర్ కుమారుడు జూనియర్ కొమ్మలపాటి పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కొమ్మాలపాటి సాయి సుధాకర్ అమరావతి మండలం మునుగోడు గ్రామానికి ఒక శుభ కార్యక్రమానికి హాజరైన సందర్భంలో ఆ గ్రామానికి చెందిన తెలుగు బాప్టిస్ట్ చర్చికి సంబంధించిన కొంతమంది యువకులు ,వృద్ధులు ,మహిళలు అందరూ కలసి చర్చికి పవర్ లేని సమయంలో ఇబ్బందులకు గురవుతున్నామని సాయి సుధాకర్ ని కలిసి చర్చికి ఇన్వెర్టర్ కావాలని కోరడం జరిగినది మరి ధర్మదాత కుమారుడు కదా

వెంటనే స్పందించిన పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మరియు పెదకూరపాడు నియోజకవర్గ యువ నాయకులు కొమ్మలపాటి సాయి సుధాకర్ తాను సమకూరుస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఇచ్చిన మాటకు కట్టుబడి మునుగోడు గ్రామంలోని తెలుగు బాప్టిస్ట్ చర్చికి యువ నాయకులు సాయి సుధాకర్ ఇన్వేటర్ను అందించడం జరిగింది.

ఈ సందర్భంగా గ్రామస్తులు అందరూ కూడా ఇన్వర్టర్ అందించినందుకు సాయి సుధాకర్ కి ధన్యవాదములు తెలియజేస్తూ హర్షాన్ని వ్యక్తం చేశారు...




## ఒకనెలఒక గ్రామము నాలుగు సందర్శనలు

క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు న్యూస్ : ఒక నెల ఒక గ్రామం నాలుగు సందర్శనలు కార్యక్రమంలో భాగంగా పెదకూరపాడు మండలంలోని పాటిబండ్ల గ్రామ పంచాయతీ కార్యాలయం లో గ్రామ సభ గురువారం మండల తాసిల్దార్ ఎన్. ధనలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. సందర్భంగా తాసిల్దార్ ఎన్. ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రతినెలా ప్రతి గ్రామంలో పొలాలపై ఫిర్యాదుల నమోదు, క్షేత్రస్థాయి పరిశీలన, అర్జీల పరిష్కారం , ముగింపు సభ అనే నాలుగు కార్యక్రమాలు జరుగుతాయని తెలియజేశారు. కార్యక్రమంలో ఐదు మండలాల రెవిన్యూ ఇన్స్పెక్టర్ వీఆర్వోలు పంచాయతీ సెక్రటరీలు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ నాయకుడిని పరామర్శించిన నందిగాం ఆశీర్వాదం



క్రైంకౌంటర్ కోటేశ్వరరావు అచ్చంపేట న్యూస్ : అచ్చంపేట మండలం కస్తాల గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఇటీవల బైక్ యాక్సిడెంట్ లో గాయపడిన కోర్లకుంట్ల శ్రీధర్ ని పరామర్శిస్తున్న పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ప్రతినిధులు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం, పాటిబండ్ల బాపిరాజు వెనిగండ్ల కోటయ్య, బాలినేని సదాశివరావు, వేమవరపు లక్ష్మయ్య మరియు గ్రామ నాయకులు పరామర్శించారు.

## ప్రజల సమస్యలు పరిష్కారం కోసం గ్రామ సభలు ఎమ్మార్వో శ్రీనివాసరావు



క్రైంకౌంటర్ కోటేశ్వరరావు అచ్చంపేట న్యూస్ : ప్రజల సమస్యలను గ్రామాల్లోనే గ్రామ సభల ద్వారా పరిష్కరించడానికి ఒక నెలలో నాలుగు సార్లు వన్ మంత్ వన్ విలేజ్ ఫోర్ విజిట్స్ కార్యక్రమం చేపట్టినట్టు అచ్చంపేట మండల తహసిల్దార్ శ్రీనివాసరావు గురువారం తెలిపారు . అచ్చంపేట మండలం కస్తాల గ్రామంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ప్రజా సమస్యలను పరిష్కరించుటకు ఇదొక చక్కని మార్గమని పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ప్రతినిధులు మండల పార్టీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం అన్నారు. మండలంలోని ప్రతినెల ఒక గ్రామంలో ఈ కార్యక్రమం జరుగుతుందని అచ్చంపేట మండల తాసిల్దార్ చింక శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాటిబండ్ల బాపిరాజు వెనిగండ్ల కోటయ్య బాలినేని సదాశివరావు షేక్ ఖాజావలి బుర్రి కిరణ్ వేమవరం లక్ష్మయ్య రెవిన్యూ సిబ్బంది గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## విశాఖలో 'అల్లూరి స్ఫూర్తి యాత్ర'.. పాల్గొన్న పీవీఎన్ మాధవ్

మే 07 (క్రైమ్ కౌంటర్ న్యూస్): స్వాతంత్ర్య సమరయోధుడు, గిరిజన విప్లవ నాయకుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో 'అల్లూరి స్ఫూర్తి యాత్ర' నిర్వహించారు. గురువారం ఉదయం విశాఖ బీచ్ రోడ్‌లో అల్లూరి సీతారామరాజు విగ్రహం నుంచి భారీ సంఖ్యలో కార్లు, బైక్‌లతో ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా బీజేపీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ర్యాలీలో పాల్గొన్నారు. అల్లూరి విగ్రహం వద్ద ప్రారంభమైన ఈ యాత్ర ఆయన జీవితం, పోరాటం సంబంధిత ప్రాంతాల మీదుగా సాగనుంది. బ్రిటిష్ వారు అల్లూరి సీతారామరాజును బంధించిన మంప గ్రామం మీదుగా, ఆయనను కిరాతకంగా కాల్చి చంపిన రాజేంద్రపాలెం ప్రాంతాన్ని బీజేపీ నేతలు సందర్శించనున్నారు. అక్కడ నుంచి అల్లూరిని ఆంగ్లేయులు సమాధి చేసిన కె.డి. పేట చేరుకొని ఘన నివాళులు అర్పించనున్నారు.

## బాలికల ఆరోగ్యం బంగారు భవిష్యత్తుకు పునాది




**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు కోసూరు న్యూస్ :** బాలికల ఆరోగ్యం బంగారు భవిష్యత్తుకు పునాదిడాక్టర్ అనిల్ కుమార్ ,డాక్టర్ మేరీ శ్రీకళ,ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ .పల్నాడు జిల్లా క్రోసూరు మండలం గరికపాడు గ్రామంలో గురువారం స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శిని కార్యక్రమంలో భాగంగా వైద్యాధికారులు అనిల్ కుమార్, మేరీ శ్రీకళ లు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుతున్న సేవలను పూర్తిగా ఉపయోగించుకోవాలని కోరారు. కిశోరి వికాసం కార్యక్రమంలో భాగంగా కౌమార దశలో బాలికలు పాటించాల్సిన ఆరోగ్య నియమాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశా నిర్దేశం చేశారు. బాలికల్లో శారీరకంగా వచ్చే మార్పులు, రుతుక్రమ పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. హెచ్ పి వి వ్యాక్సిన్ యొక్క ప్రాముఖ్యత గూర్చి వివరించారు. ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ మాట్లాడుతూ బాలికల ఉజ్వల భవిష్యత్తుకు విద్యయే పునాది అని చదువుపై బాలికలు ప్రత్యేక దృష్టి పెట్టాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త కామేశ్వరి , కార్యదర్శి గణేష్, అంగన్వాడీ కార్యకర్త స్వర్ణలత , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## గ్రామీణ ఆరోగ్యం పారిశుద్ధ్యంపై ఆధారం..!
### ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి : పులిమెల మాణిక్యం.** పల్నాడు జిల్లా,దుర్గి మండలం గ్రామాల్లో ప్రజారోగ్యం పారిశుద్ధ్యంపై ఆధారపడి ఉంటుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు.శుక్రవారం స్థానిక ఎంపీడివో కార్యాలయంలో గ్రామీణ చెత్త సేకరణకు వినియోగించే నూతన పుష్ కార్టు బండ్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని, పారిశుద్ధ్య సిబ్బందికి వాటిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్త నుంచి సంపద సృష్టించే అనేక విధానాలను పంచాయతీ కార్యదర్శులు సిబ్బందికి అవగాహనపరచాలని కోరారు.ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు,కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు




**ది 07 మే 2026. (బాపట్ల బ్యూరో రెడ్డి వర ప్రసాద్)** బాపట్లలోని డా. ఎన్.టీ.ఆర్ ఆహార సాంకేతిక కళాశాలలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డా. ఎం. ఎస్. సర్దార్ బేగ్ అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘన నివాళులు అర్పించారు. మన్యం వీరుడు అల్లూరి బ్రిటిష్ వారిపై చేసిన విప్లవ పోరాటాల గురించి, గిరిజన జాతి పోడు వ్యవసాయ పద్ధతికి మద్దతుగా మద్రాస్ అటవీ చట్టవిరుద్ధ కార్యకలాపాలకై ఎదురొడ్డి పోరాడారని, గెరిల్లా యుద్ధ పద్ధతిలో బ్రిటిష్ వారిని ఎదుర్కొన్నారని, చివరగా అతి తక్కువ వయసులోనే తూటాలకు బలైనారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. కె. నివేదిత, అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్లేస్మెంట్ సెల్ ఇన్చార్జ్ మరియు విద్యార్థి కార్యకలాపాల అధికారి మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు త్యాగాలు, ధైర్యసాహసాలు, దేశ స్వాతంత్ర్యానికి చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. యువత ఆయన దేశభక్తిని ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుండాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని డా. కె. నివేదిత సమర్థవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా. ఎన్. వినోద, అసోసియేట్ ప్రొఫెసర్, శ్రీమతి వై. అరుణ కుమారి, అసిస్టెంట్ ప్రొఫెసర్, టీచింగ్ అసోసియేట్లు డా. వై. దిలీప్ సీన్, డా. ఎస్. వినోద్ బాబు, డా. కె. వినయ్ ప్రమోద్, ఎం. డి. భావన, ఎం. ఎల్. లావణ్య, డా. బి. వి. సునీత పాల్గొన్నారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై అల్లూరి సీతారామరాజు గారికి ఘన నివాళులు అర్పించారు

# పెద్దవడుగూరులో జొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం
## రైతులకు మద్దతు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

**పెద్దవడుగూరు, మే 07 క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్) ప్రాంగణంలో జొన్న పంట కొనుగోలు కేంద్రాన్ని గురువారం అధికారులు ఘనంగా ప్రారంభించారు. మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం ద్వారా రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను నేరుగా అందించడమే లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు.

అర్హతలు మరియు నిబంధనలు:
జొన్న రైతులు తమ పంటను విక్రయించేందుకు ప్రభుత్వం కొన్ని కీలక నిబంధనలను విధించింది:
ఈ-క్రాప్ నమోదు: రబీ 2025 సీజన్‌లో జొన్న సాగు చేసినట్లుగా 'ఈ-క్రాప్'లో కచ్చితంగా నమోదై ఈకెవైసి చేసి ఉండాలి.
బ్యాంక్ ఖాతా: రైతులకు సంబంధించిన బ్యాంక్ ఖాతాలకు ఈ కేవైసీ ప్రక్రియ తప్పనిసరిగా పూర్తయి ఉండాలి.
సాగు పరిమితి: గరిష్టంగా ఐదు ఎకరాల వరకు సాగు చేసిన రైతులకు మాత్రమే ఈ అవకాశం ఉంటుంది. ఎకరాకు సుమారు 13 నుంచి 20 క్వింటాళ్ల చొప్పున ప్రభుత్వం సేకరించనుంది.
మద్దతు ధర:
ప్రభుత్వ నిబంధనల ప్రకారం హైబ్రిడ్ రకం జొన్నలకు క్వింటాల్‌కు రూ. 3,699/- చొప్పున మద్దతు ధర చెల్లించనున్నారు.
నాణ్యత ప్రమాణాలు తప్పనిసరి:
కేంద్రానికి వచ్చే ధాన్యంలో నాణ్యత పాటించాలని అధికారులు సూచించారు. తేమ శాతం 13% మించకూడదు. దెబ్బతిన్న లేదా రంగుమారిన గింజలు 5% లోపు, పురుగు తిన్న గింజలు 1% లోపు ఉండాలి. ఇతర వ్యర్థాలు 1% నుండి



2% మించకుండా ఉండాలి.
దళారులను నమ్మి మోసపోవద్దు:ఈ సందర్భంగా సివిల్ సప్లైస్ డీఎం రమేష్ రెడ్డి, వ్యవసాయ సహాయ సంచాలకులు గుత్తి శ్రీ వెంకట్రాముడు , పిఎసిఎస్ అధ్యక్షుడు రాజశేఖర్, మండల వ్యవసాయ అధికారి బి. మునికృష్ణ గారు మాట్లాడుతూ.. రైతులు దళారుల చేతిలో పడి తక్కువ ధరకు పంటను అమ్ముకోవద్దని, ప్రభుత్వం కల్పించిన ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు వచ్చేటప్పుడు పట్టాదారు పాస్ పుస్తకం లేదా 1బిళిఆధార్ కార్డు రెడ్డాక్టెడ్రి మరియు బ్యాంక్ ఖాతా జిరాక్స్ కాపీలను మరియు ఆధార్ లింక్ సెల్ వెంట తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ, రైతు సేవా కేంద్రం సిబ్బంది మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ నిధులను మింగేస్తున్న ఏపీవోలు జూనియర్ ఇంజనీర్లు





**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** పల్నాడు జిల్లాలో తొలగించిన ఎన్ఆర్ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లకు రావలసిన గతంలో జరిగిన వర్క్ ఫైల్స్ నగదును సొమ్ము చేసుకుంటున్నా ఏపీవోలు , జేఏలు, టిఏలు, సి ఓ లు సిబ్బంది. ఎంపీడీవోలకు తెలియకుండానే ఇలాంటి విషయాలు ఆఫీసుల్లో జరుగుతున్నాయని గతంలో పనిచేసిన ఫీల్డ్ అసిస్టెంట్లు మీడియాతో వాపోతున్నారు. సంబంధిత ఏపీవోలనూ గతంలో పనిచేసిన ఫీల్డ్ అసిస్టెంట్లు మా బిల్లులు మాకు ఇవ్వండి అని అడిగితే ఆ బిల్లులు మీకు రావు అవి మాయి అంటున్న ఏపివోలు. న్యాయం చేయాలని తొలగించిన ఫీల్డ్ అసిస్టెంట్లు ఆవేదన చెందుతున్నారు. ఎనర్జీఎస్ డిపార్ట్మెంట్లో కూలీలకు కేటాయించిన ఒక వర్క్ కు సంబంధించి ఫైల్ తయారు చేయాలంటే ఫీల్డ్ అసిస్టెంట్లకు 60 రూపాయలు ఖర్చవుతుంది . ఈ వర్క్ కంప్లీట్ అయిన ఫైళ్ళకు ప్రభుత్వం 100 రూపాయలు ఇస్తుంది ఈ డబ్బులు ఫీల్డ్ అసిస్టెంట్లు ఇవ్వవలసి ఉంటుంది వాళ్లకి ఇవ్వకుండా ఏపీవోలే డ్రా చేసుకుంటున్నారు. సంవత్సరానికి లక్ష రూపాయల వరకు ఈ డబ్బులను ఏపీవోలు ఆఫీస్ సిబ్బంది వాడుకుంటున్నారు సంవత్సరాల తరబడి ఇదే తంతు కొనసాగుతున్న ఎవరు నోరు మెదపలేని పరిస్థితి ఇప్పుడు ఫీల్డ్ అసిస్టెంట్లను తీసేయడంతో బండారం బయటపడింది ఉదాహరణకు కూలీలు 1500 మీటర్ల మేరా అంటే కిలోమీటర్ నర లోతు వెడల్పును బట్టి ఒక కాలువ తవ్వకం ఐదు లక్షల వరకు శాంక్షన్ అవుతుంది పని చేయాలంటే కలెక్టర్ అనుమతితో సంబంధిత గ్రామపంచాయతీల తీర్మానంతో ఎంపీడీవో తీర్మానంతో ఆ వర్కు సంబంధిత కూలి వారి పని ఫోటోలు పనికి ముందు ఒక ఫోటో పని జరిగే ముందు ఒక ఫోటో కంప్లైంట్ అయిన తర్వాత ఒక ఫోటో ఈ మూడు ఫోటోలు మూడు దశల్లో ఫీల్డ్ అసిస్టెంట్లకు కేటాయించిన ఫైల్స్ లో అంటించాలి పనిని బట్టి టెక్నికల్ అసిస్టెంట్ మెజర్మెంట్ బుక్ ఎంటర్ చేస్తాడు జూనియర్ ఇంజనీర్ టెక్నికల్గా దాన్ని ఓకే చేస్తారు తదుపరి ఎపిఓ ఎంపీడీవో సంతకాల తర్వాత పిడి లాగిన్ లో అప్రూవల్ తర్వాత నగదు కూలీల ఎకౌంట్లో పడుతాయి ఇది ఉపాధి కూలీల పనికి తగ్గ వేతనం ఇచ్చే ప్రొసీజర్. ఈ ఫైల్ అంతా ఫీల్డ్ అసిస్టెంట్ తయార చేయవలసి చేసి ఉంటుంది దీనికి గవర్నమెంట్ ఒక్కొక్క ఫైలుకు ?100 ఇస్తుంది ఈ డబ్బులు తింటున్న ఏపీవోలు జేఈలు. మా సొమ్ము మాకు ఇప్పించండి అని ఆవేదన వ్యక్తం చేస్తున్న గతంలో ఎన్ ఆర్ జి ఎస్ విభాగంలో పనిచేసిన ఫీల్డ్ అసిస్టెంట్లు. లేకపోతే కలెక్టర్ దృష్టికి గ్రీవెన్స్ కి వెళ్తామని అంటున్నారు. జూనియర్ ఇంజనీర్లు కూడా విపరీతంగా ప్రజల వద్ద డబ్బులు వసూలు చేస్తున్నారని బలమైన అపోహాలు వినిపిస్తున్నాయి. ఇటీవల రొంపిచర్లలో ఎన్ ఆర్ జి ఎస్ పై అవినీతి గురించి పెద్ద ఇష్యూ జరిగింది అయినా తీరుమారని అధికారులు. ఒక మండలంలో 20 గ్రామాలు ఉంటే ఏపీవో ఆదేశాలతో ఫీల్డ్ అసిస్టెంట్లు కనీసం 20 మాస్టర్లు ఎగస్ట్రాగా మాస్టర్ ఎంటర్ చేస్తున్నారు ఉపాధి కూలీలకు కూలి 300 ఉండగా 20 గ్రామాలు అంటే గ్రామానికి అయిదుగురు పనిచేయకుండానే మాస్టర్ లో ఉంటారు రోజు ఒక మండల వ్యాప్తంగా 100 మాస్టర్లను అనధికారికంగా ఏపీవో ఆధ్వర్యంలో ఫీల్డ్ అసిస్టెంట్ నమోదు చేస్తారు రోజుకు 20 మంది అంటే 20 ఇంటూ 3 00 =60 వేల రూపాయలు ఒక రోజులో వస్తాయి ఇవన్నీ బిల్లులు వచ్చిన తర్వాత ఫీల్డ్ అసిస్టెంట్ ఏపీవో పంచుకుంటారు . ఇదంతా ఒక పెద్ద సిండికేట్ రాకెట్ నియోజకవర్గ పాలకుల్ని మోసం చేస్తున్న పరిస్థితి ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది. పెదకూరపాడు మండలంలోని అన్ని గ్రామాలలో దరిదాపు ఇదే పరిస్థితి నెలకొంది ఉన్నతాధికారులు దృష్టి సరించాలని ప్రజలు అంటున్నారు.

# సమస్యల్లేని సుపరిపాలనే చంద్రబాబు లక్ష్యం..!
## ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి

**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి:** పల్నాడు జిల్లా,దుర్గి మండలంలోని సమస్యల్లేని సుపరిపాలనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చెప్పారు.స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి,ప్రజల నుంచి వివిధ సమస్యలపై అందించిన అర్జీలను ఆయన స్వీకరించారు. రెవిన్యూ,వైసీపీ హయంలో జరిగిన భూ మాఫియా,నూతన పింఛన్లు మంజూరు, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు,విద్యుత్ ట్రాన్స్ ఫారమ్ దొంగతనాలు వంటి పలు సమస్యలపై బాధితులు ఎమ్మెల్యేకు అర్జీల ద్వారా విన్నవించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.అలానే ప్రజా సమస్యలపై జవాబుదారీతనం పెంచేలా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా మన్యం వీరుడు స్వర్గీయ అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, ఎమ్మెల్యే నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ యేచూరి శంకర్,దుర్గి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మునుగోటి సత్యం,తహశీల్దార్ వరకుమార్,ఇంచార్జ్ ఎంపీడీవో శ్రీనివాసరావు, వ్యవసాయశాఖ ఎవో అమీర్ రెడ్డి,ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ బాబు నాయక్, హౌసింగ్ ఏఈ ఎస్తేరు రాణి,పీఆర్ ఏఈ సత్యనారాయణ, డిప్యూటీ ఎంపీడీవో రాజు,ఏపివో మల్లికార్జునరావు, ఏపీఎం నరేష్ రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షులు జానికిరామయ్య,పార్టీ నాయకులు




లింగా రమేష్, సింగు నాగేశ్వరరావు, సుబ్బారావు,మహేష్ తదితరులు పాల్గొన్నారు. లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ.ప్రజాదర్బార్ కార్యక్రమం అనంతరం 19 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నగదు చెక్కులను ఎమ్మెల్యే జూలకంటి అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆర్తులకు ముఖ్యమంత్రి సహాయనిధి సంజీవినిలా ఉపమోగపడుతోందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# జలధార జలహారతి కార్యక్రమం ద్వారా అభివృద్ధి పథం లో గ్రామాల బాట

- జల వనరుల సంరక్షణకు శ్రీకారం
- పాడైపోయిన చెరువుకు మరమ్మతులు
- వర్షం నీటిని భద్రపరచుట
- మూగజీవాలకు దాహార్తిని తీర్చుట




**ది 07 మే 2026 . (బాపట్ల బ్యూరో రెడ్డి వర ప్రసాద్).** జలధార జలహారతి తో గ్రామాల్లో నీటి సమస్యలు తీరుతున్నాయి. పాడైపోయిన చెరువులన్ని పునర్వినియోగానికి రూపుదిద్దుకుంటున్నాయి. దశాబ్దాల కాలం నుంచి నిరుపయోగంగా దర్శనమిస్తున్న వాగులు, వంకలు ఇప్పుడు జల కళను సంతరించుకోనున్నాయి. ఆలనా పాలనా లేక కొన్ని గ్రామాలలోని చెరువులు పూడి పోయాయి. చిల్ల చెట్లు, పిచ్చి మొక్కలు, పూడికతీత లేక ఆ చెరువులు కొన్నేళ్లుగా ఎండిపోయాయి. అలాంటి చెరువులను పునరుద్ధరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రజా ప్రయోజనం కొరకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు వేగంగా అమలులోకి వచ్చేస్తున్నాయి. దీంతో గ్రామాల రూపు రేఖలు మారిపోతున్నాయి. కొన్ని చెరువులతో గ్రామ ప్రజల దాహార్తి తీరుతుంటే, కొన్ని చెరువులు సాగునీటి అవసరాలు, మరి కొన్ని చెరువులు మూగజీవాలకు దాహార్తిని తీర్చేవిగా మారుతున్నాయి. ఇవన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతోనే సాధ్యమవుతోంది.

వర్షం కురిస్తే..

చిన్నగంజాం మండలం కొత్తపాలెం గ్రామంలో సామూహిక నీటి నిల్వ చెరువు పునరుద్ధరణ పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఆ గ్రామాల్లోని ప్రజలు ఎన్నోమార్లు చేసిన విన్నపాలు బుట్ట దాఖలయ్యాయి. జీవాలకు నీరు లేక ప్రతి ఏటా పశు పోషకులు ఎదుర్కొంటున్న సమస్యలు కోకొల్లలు. వర్షం కురిస్తే నీరు నిల్వ చేసుకునే పరిస్థితి లేక గ్రామస్తుల ఇబ్బందులు వర్ణనాతీతంగా మారాయి. గతకొన్నేళ్లుగా ఆలనా పాలనా లేక పాడైపోయిన చెరువును జలధార జలహారతి కింద గుర్తించి పనులు ప్రారంభించింది. గ్రామంలో దాదాపు 150 మంది వరకు చెరువు పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు ముందుకు వచ్చారు. పునరుద్ధరణ పనులు చేయడానికి ఆసక్తితో ముందుకొచ్చిన ప్రజలకు ఉపాధి హామీ పథకంతో చేయూతనందించింది. వర్షాకాలం రాకముందే పనులు పూర్తిచేయాలని శరవేగంగా జరుగుతున్నాయి.

పశువుల దాహార్తి తీర్చేలా

ఉపాధి హామీ పథకం ద్వారా చెరువు మరమ్మతు పనులను జిల్లా యంత్రాంగం చేపట్టింది. సామూహిక నీటి చెరువు పునరుద్ధరణ పనులతో నీటి నిల్వ సామర్థ్యం 4,800 ఘనపు మీటర్లకు పెరుగనుంది. వర్షా కాలంలోగా ఈ చెరువు పూడికతీత పనులు పూర్తి చేసి వర్షపు నీటిని నిల్వ చేయాలని గ్రామమంతా తీర్మానించింది. వెనువెంటనే చేపట్టిన పనులను చూసిన అధికారులు భేష్ అంటున్నారు. వర్షం నీరు చెరువులోకి చేరితే తదుపరి వర్షాకాలంలోనూ తాగునీటి కొరత ఉండదని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మూగజీవాలకు నీటి కొరత తీరుతుందని, వేసవిలో ఎండ తాపానికి పశువులు సేద తీరుతాయని గ్రామస్తులు చెబుతున్నారు. తద్వారా చెరువు సమీపంలోని పొలాలకు భూగర్భ జలాలు పెరుగుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రత్యక్షంగా పరోక్షంగా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పశు పోషకులు ఏళ్ల తరబడి నిరీక్షిస్తున్న సమస్యకు పరిష్కారం దొరికిందని వారంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

మా ఊరికి ప్రయోజనమంటే వచ్చా.

సత్యనారాయణ, దివ్యాంగులు, కొత్తపాలెం కధనం ప్రకారం జలధార జలహారతి కార్యక్రమంతో మా ఊరికి ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. దివ్యాంగుడనైనప్పటికీ నా గ్రామానికి మేలు జరుగుతుంటే చూస్తూ ఉండలేకపోయాను. నా వంతు సాయం చేద్దామని వచ్చా. చెరువు శుభ్రం చేస్తే పశువులకు ఎంతో మేలు, అలాగే భూగర్భ జలాలు పెరుగుతాయి.

# చీరాల ట్రాఫిక్ సమస్యపై ఆర్టీసీ డీఎంకు సాధన సమితి వినతి



**చీరాల, మే 7 (క్రైమ్ కౌంటర్):** చీరాల పట్టణంలో ప్రైవేట్ ట్రావెల్స్ కారణంగా తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయని, వాటిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సాధన సమితి ప్రతినిధులు బుధవారం చీరాల ఏపీఎస్ఆర్టీసీ డీఎం శ్యామలను కలిసి వినతిపత్రం సమర్పించారు.ప్రైవేట్ ట్రావెల్స్ వల్ల పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సాధన సమితి పెద్దలు డీఎంకు వివరించారు. అలాగే ప్రైవేట్ ట్రావెల్స్ కారణంగా ఏపీఎస్ఆర్టీసీ ఆదాయానికి కూడా నష్టం కలుగుతోందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా డీఎం శ్యామల స్పందిస్తూ, చీరాల పట్టణ ప్రజల ప్రయోజనాల దృష్ట్యా ప్రైవేట్ ట్రావెల్స్‌పై చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. త్వరలో నిర్వహించనున్న జాయింట్ మీటింగ్‌లో పాల్గొని అన్ని అంశాలపై చర్చించి, సమావేశ మినిట్స్‌ను స్థానిక ఎమ్మెల్యే మరియు జిల్లా కలెక్టర్‌కు పంపించడంలో తమ శాఖ సహకరిస్తుందని హామీ ఇచ్చారు.

# చిన్నారిని దీవించినా కొమ్మాలపాటి సాయి సుధాకర్



**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** నూతన వస్త్ర బహూకరణ వేడుకలో పాల్గొన్న కొమ్మాలపాటి సాయి సుధాకర్. గుంటూరు నగరంలో బండ్లమూడి గార్డెన్స్ లో గురువారం జరిగిన నూతక్కి బాలస్వామి మనవరాలు నూతన వస్త్ర బహూకరణ కార్యక్రమం సందర్భంగా హాజరై అ చిన్నారిని ఆశీర్వదించిన యువ నాయకులు కొమ్మాలపాటి సాయి సుధాకర్ , ఆయన తల్లి కొమ్మాలపాటి మాధవిలత . నాయకులు తదితరులు.

# రైతులకు మద్దతు ధరలు, తుఫాను నష్టపరిహారం చెల్లించాలని వైఎస్సార్సీపీ వినతి





**చీరాల, మే 7 (క్రైమ్ కౌంటర్):** రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, గతేడాది మొంతా తుఫాను కారణంగా నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ చీరాల వైఎస్సార్సీపీ నాయకులు గురువారం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు.చీరాల వైఎస్సార్సీపీ ఇంచార్జ్ కరణం వెంకటేష్ బాబు ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ రైతుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. తుఫాను కారణంగా పంటలు తీవ్రంగా దెబ్బతిన్నప్పటికీ ఇప్పటివరకు బాధిత రైతులకు పరిహారం అందకపోవడం దురదృష్టకరమన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు మోదుగుల బసవ పున్నారెడ్డి, చీరాల పట్టణ పార్టీ అధ్యక్షులు మేరి బాబు, చీరాల మండల పార్టీ అధ్యక్షులు బక్క అద్దంకిరెడ్డి, వేటపాలెం మండల పార్టీ అధ్యక్షులు సాదు రాఘవ, వైఎస్సార్సీపీ రైతు విభాగం అధ్యక్షులు కావూరి రమణారెడ్డి, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు చీమకుర్తి బాలకృష్ణ, మాజీ వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, బొడ్డు సుబ్బారావు, గవిని శ్రీనివాసరావు, బత్తుల అనిల్, ఆసాది అంకాలరెడ్డి, కబీర్, వాసిమల్ల వాసు, లీగల్ సెల్ అధ్యక్షులు రాజు వెంకటేశ్వర్ రెడ్డి, గోలి గిరి, చెల్లి బాబు, తేళ్ల రాంబాబు తదితర నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# లచ్చంపల్లి, మల్లెనిపల్లి గ్రామాల్లో గ్రామసభ

## మహిళల భద్రతపై అవగాహన



**పెద్దవడుగూరు, మే 07:క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** మండల పరిధిలోని లచ్చంపల్లి, మల్లెనిపల్లి గ్రామాల్లో అధికారులు/పోలీసు బృందం పర్యటించి గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో మహిళల రక్షణ మరియు భద్రతపై మహిళలకు ప్రత్యేక అవగాహన కల్పించారు.ఈ సభలో ప్రసంగిస్తూ.. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'స్త్రీ రక్ష' యాప్‌ను ప్రతి ఒక్కరూ తమ ఫోన్లలో డౌన్‌లోడ్ చేసుకోవాలని, ఆపద సమయంలో ఈ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అదేవిధంగా, గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే గంజాయి, మద్యం, పేకాట, క్రికెట్ బెట్టింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. ఎవరైనా ఇటువంటి పనులకు పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు లేదా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే అప్రమత్తమై అధికారులకు తెలియజేయాలని, గ్రామాల అభివృద్ధికి మరియు ప్రశాంతతకు ప్రజలందరూ సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు....

# భూ వివాదాల్లేని రాష్ట్రంగా ఏపీని తయారు చేస్తాం: మంత్రి అనగాని సత్యప్రసాద్



**మే 07 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును సాధించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంత్రి అనగాని సత్యప్రసాద్ అభినందనలు తెలియజేశారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో జరుగుతున్న 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో మంత్రి ప్రసంగిస్తూ.. రాష్ట్రాన్ని గత పాలకులు విధ్వంసం చేసినా.. పునర్నిర్మించుకుంటున్నామని తెలిపారు. భూ సంబంధిత అంశాల్లో సంస్కరణలు తీసుకువచ్చామని.. అడంగళ్లు, పాస్ పుస్తకాలు వేగంగా అందిస్తున్నామని చెప్పారు. 1.37 లక్షల ఎకరాలు 22ఏ నుంచి తొలగించామని మంత్రి వివరించారు.రిజిస్ట్రేషన్ శాఖను సిటిజెన్ ఫ్రెండ్లీగా తయారు చేస్తున్నామని మంత్రి తెలిపారు. రెవెన్యూ, రిజిస్ట్రేషన్ సర్వీసులు ఒకటే ప్లాట్ ఫాంపైకి తీసుకురావాలని నిర్ణయించామన్నారు. డిజిటలైజేషన్ ప్రక్రియను వేగంగా చేపడుతున్నామని చెప్పారు. రీసర్వే ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి భూ వివాదాల్లేని రాష్ట్రంగా ఏపీని తయారు చేస్తామని వెల్లడించారు. రాష్ట్రం నుంచి సింగపూర్ దేశానికి అధ్యయనం కోసం వెళ్లామని.. పాలనాపరమైన అంశాలను చాలా నేర్చుకున్నామని అన్నారు. సింగపూర్ దేశంలో ప్రెసిషన్, ఇంటిగ్రేషన్, సైన్స్‌ను పాలనలో ఇంటిగ్రేట్ చేశారన్నారు. గవర్నెన్సు అంటే టీమ్ వర్క్‌గా పని చేస్తున్న విధానం సింగపూర్‌లో ఉందని... ఏపీలోనూ ఇదే అంశాన్ని సీఎం పదేపదే చెబుతున్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

10 సూత్రాలతో స్వర్ణాంధ్ర 2047 సాకారం: సీఎస్

నిర్దేశించుకున్న లక్ష్యాలను రీ-ఫోకస్ చేసేందుకు కలెక్టర్ల కాన్సరెన్స్ ఉపకరిస్తోందని సీఎస్ సాయిప్రసాద్ అన్నారు. సుపరిపాలనతో పాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అన్నది ప్రభుత్వ విధానమని తెలిపారు. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సు- సర్వీస్ డెలివరీ అనేది అత్యంత కీలకమైన అంశమని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి నిర్దేశించిన 10 సూత్రాల ఆధారంగా స్వర్ణాంధ్ర 2047 విజన్ సాకారమవుతుందన్నారు. పెట్టుబడులను ఆకర్షించటం ద్వారా రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేయగలమని తెలిపారు. స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టిస్తేనే అభివృద్ధి, స్వయం సమృద్ధి సాధించగలమన్నారు. విద్య, వైద్యం లాంటి సంక్షేమ కార్యక్రమాలను సమర్ధంగా ప్రజలకు అందించాలన్నారు. సానుకూల దృక్పథంతో ముందుకు వెళ్తూ నిర్ణయాలు తీసుకోవటంలో ఎలాంటి సంకోచం ఉండకూడదని సీఎస్ సాయి ప్రసాద్ పేర్కొన్నారు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.

## జర్నలిస్టులు కావలెను

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక గత 15 సంవత్సరాలుగా పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు కావలెను.

ప్రకాశం



APTEL/25/A2843

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 159 శుక్రవారం 08- 05 - 2026 పేజిలు : 4 వెల. 2



## రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349





క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా.....మార్కాపురం సమీపంలోని రాయవరం ఎస్టేట్ వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. భారత్ పెట్రోలియం బంక్ సమీపంలో ఆగి ఉన్న ఎస్ఎల్వీటి బస్సును వెనకవైపు నుంచి ఓ ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న వ్యక్తికి గాయాలు అయ్యాయి. ఘటన జరిగిన సమయంలో బస్సు నిలిపి టైర్లు మార్చుకుంటూ ఉన్నట్లు సమాచారం. ఈ క్రమంలో వెనుక నుంచి వచ్చిన ద్విచక్ర వాహనం అదుపు తప్పి బస్సును ఢీకొట్టినట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన వ్యక్తిని అంబులెన్స్ ద్వారా సమీప ఆసుపత్రికి తరలించారు.....

## పాఠశాలల టాపర్లకు ఘన సన్మానం!ఎమ్మెల్యే దగుమాటి




కావలి కంచర్ల మల్లికార్జున రావు క్రైశీకౌంటర్ ప్రతినిధి,పట్టణంలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రభుత్వ పాఠశాలల 10వ తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ట్రంక్ రోడ్‌లోని సెల్ఫ్ పాయింట్ వద్ద విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కావలి శాసన సభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కార్యక్రమానికి విచ్చేసిన ఆయనకు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలను తెలిపారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో విద్యా వ్యవస్థ అద్భుతంగా ముందుకు సాగుతోందని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తూ ప్రతిభ కనబరుస్తున్నారని అన్నారు.విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని,తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభ సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## నూతన వాల్వ్ నిర్మాణ పనులు పరిశీలన

క్రైం కౌంటర్ ప్రతినిధి కందుకూరు టౌన్ ,మండలంలోని మాచవరం గ్రామంలో ప్రజలకు నీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రతి రోజు నీటి సరఫరా చేయాలని వేసవి కాలంలో నీటికి ఇబ్బంది పడకుండా మోటార్లు రిపేర్లు చేపించాలని త్రాగు నీరు శుద్ధి కేంద్రం ప్రజలకు ప్రతి రోజు నీటి సరఫరా చేయాలని వేసవి కాలంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి రత్న జ్యోతి స్పష్టం చేశారు ఈ కార్యక్రమశీ లో.ఆర్డబ్ల్యూఎస్ జేఈ ఎస్కే నాయబ్ రసూల్ స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ మేడబలిమి రమణయ్య గ్రామ ప్రజలు గ్రామ నాయకులు పాల్గొన్నారు.



# చిన్నారులు కూచిపూడి ప్రదర్శన

ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,శ్రీ విజ్ఞేశ్వర కూచిపూడి నాట్యాలయం కనిగిరి ఒంగోలు బ్రాంచ్ కి చెందిన చిన్నారులు కూచిపూడి లో చక్కటి ప్రతిభను చూపుతున్నారు. మన తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలాశ్లోకాలు తో పఠనం చేస్తూ కూచిపూడి నాట్యాన్ని నేర్చుకుంటూ అందరికీ ఆదర్శంగా తెలుస్తున్నారు. ఒంగోలుకు చెందిన నలమాలపు రిషిక రెడ్డిరామావత్ స్పందన రమావత్ దీపిక పి జోష్ కే బిల్వనాథ్ వై యామిని మరియు తేజస్విని శ్రీశైల దేవస్థానం ప్రాంగణంలో కి చెందిన చిన్నారులు శ్రీశైల దేవస్థానంలో చక్కటి ప్రతిభను కనబరిచారు. శ్రీశైలం దేవస్థానం ప్రాంగణంలో జరిగిన కూచిపూడి కళారాధనలో భాగంగా ఒంగోలు కనిగిరి బ్రాంచ్ కి చెందిన చిన్నారులు చేసిన నాట్య ప్రదర్శన అందర్నీ ఆకట్టుకున్న మొదటిసారిగా దేవస్థాన శ్రీశైలం మాడవీధుల్లో అత్యంత అలరించారు. నాటి గురువు కే లక్ష్మి శిక్షణలు చాలా తక్కువ సమయంలోనే గజ్జ పూజ జరుపుకొని కూచిపూడి నాట్య ప్రదర్శనకు సిద్ధమై శ్రీశైల దేవస్థాన ప్రాంగణంలో ప్రదర్శిని చేసి అందరి మన్నలను పొందారు పొందారు ..శ్రీశైల దేవస్థానంలో నిత్య కళారాధన కార్యక్రమంలో భాగంగా శ్రీ విజ్ఞేశ్వర కూచిపూడి నాట్యలయం కనిగిరి కి చెందిన చిన్నారులు కూచిపూడి ప్రదర్శన చేశారు నాటి గురువు కే లక్ష్మీ ఆధ్వర్యంలో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆదరించాయి. గరుడ గమన పుష్పాంజలి పౌర్ణమి సంయుక్త హస్తాలు.. శ్లోకాలు వేదికపై పట్టించారు. శ్రీశైల దేవస్థానంలో ఇంతటి అవకాశం మాకు రావడం చాలా సంతోషమని నాట్య గురువు కే లక్ష్మీ అన్నారు. మాకు ఇంతటి అవకాశాన్ని కల్పించిన దేవాలయ అధికారులకు వారు కృతజ్ఞతలను తెలిపారు. కూచిపూడి నాట్యాన్ని పలువురు తిలకించారు. కళావేదికపై జరిగిన కూచిపూడి నాట్య వైభవం అందర్నీ అలరించింది. కూచిపూడి నాట్యాన్ని ప్రోత్సహించటం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. శ్రీశైల దేవస్థానంలో



కలలకు సాంస్కృతిక కార్యక్రమాలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారు అని చిన్నారులకు రూము వసతి భోజన వసతి ఏర్పాటు చేశారని దైవదర్శనం కల్పించార ని అన్నారు.శ్రీశైల దేవస్థానం ప్రాంగణంలో కనిగిరి కి చెందిన శ్రీ విజ్ఞేశ్వర కూచిపూడి నాట్యాల చిన్నారుల నాట్య ప్రదర్శన లో పాల్గొన్న చిన్నారులు. కే సాన్విక. జి నిత్య సహస్ర జి కౌశిక జి శృతిక శ్రీరామజశ్విత వెంకట ఛాన్వితఎం దేవర్షిని వై సాయి నిత్యశ్రీ రెడ్డి జై కార్తిక కే బిల్వ నాథ్ .. బి హిమజ అనన్య.ఏ నైషిత స్వస్తిక శ్రీ జి సాన్వి శ్రీ. ఎం పర్ణిక.. టీ భవిష్య రెడ్డి. సుహేనా రెడ్డి.... ఐ అశ్వ నందన నాట్య ప్రదర్శన చేశారు శ్రీశైలం కళావేదికపై పరమేశ్వరుని సన్నిధిలో నాట్య ప్రదర్శన చేశారు. నాట్య గురువు. కె. లక్ష్మి.. శిక్షణ లో విఘ్నేశ్వర కూచిపూడి నాట్య లయం కనిగిరి. బ్రాంచ్ చిన్నారులు . ప్రతిభ చూపినారు.

# ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల

## ఘనంగా తొలి గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



క్రైం కౌంటర్ ప్రతినిధి కందుకూరు టౌన్ ,ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో (అటోనమస్) తొలి గ్రాడ్యుయేషన్ డే వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థుల జీవితంలో చిరస్మరణీయ ఘట్టంగా నిలిచిన ఈ వేడుకలో పీజీ పట్టభద్రులకు డిగ్రీ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. గ్రాడ్యుయేషన్ గౌన్లలో మెరిసిపోయిన విద్యార్థులు ఆనందోత్సాహాల మధ్య కళాశాల ఆవరణలో సందడి చేశారు.ఈ కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కె. విజయ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై పట్టభద్రులకు డిగ్రీ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "విద్య అనేది ఉద్యోగానికి మాత్రమే కాదు... వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే శక్తి" అని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో అత్యాధునిక ల్యాబ్‌లు, డిజిటల్ క్లాస్‌రూమ్స్, ఇండస్ట్రీ ఓరియెంటెడ్ ట్రైనింగ్, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, మెరుగైన ప్లేస్‌మెంట్ అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు.

యువత సాంకేతిక పరిజ్ఞానంతో పాటు నైతిక విలువలను అలవరచుకొని సమాజానికి ఉపయోగపడే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కళాశాల వ్యవస్థాపకులు డాక్టర్ కె. రామయ్య ఆశయాలను స్మరించుకుంటూ ఈ తొలి గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఆయనకు అంకితం చేస్తున్నట్లు ప్రకటించగా సభలో భావోద్వేగ వాతావరణం నెలకొంది.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. హెచ్. రవి కుమార్ పట్టభద్రులతో గ్రాడ్యుయేషన్ ప్రతిజ్ఞ చేయించారు. "సమాజ శ్రేయస్సు కోసం మా విద్యను వినియోగిస్తాం" అంటూ విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమం మొత్తం అత్యంత క్రమబద్ధంగా, హుందాగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వి. హరిబాబు, పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ షేక్ దస్తగిరి, వివిధ విభాగాల హెచ్‌వోడీలు, అధ్యాపకులు పాల్గొని పట్టభద్రులను అభినందించారు. అన్ని విభాగాల సిబ్బంది సమిష్టి కృషితో వేడుక విజయవంతమైంది.

అనంతరం కళాశాల యాజమాన్యం ఏర్పాటు చేసిన విందు భోజనం అందరినీ ఆకట్టుకుంది. తల్లిదండ్రులతో కలిసి విద్యార్థులు ఫోటోలు దిగుతూ జీవితాంతం గుర్తుండిపోయే మధుర క్షణాలను ఆస్వాదించారు. కళాశాల ప్రాంగణం మొత్తం ఆనందోత్సాహాలతో కళకళలాడింది.

# గుంతకల్లు-వాడి రైల్వేలైన్ క్వాడ్రప్లింగ్‌కు గ్రీన్ సిగ్నల్

క్రైం కౌంటర్ న్యూస్,మే 07 గుంతకల్లు-వాడి రైల్వే సెక్షన్‌లో మూడో, నాలుగో లైన్లను నిర్మించాలని కేంద్ర కేబినెట్ తీర్మానించింది. ఇందుకుగానూ రూ. 4,758 కోట్లను కేటాయించారు. వివిధ కార్యక్రమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన కేబినెట్, గుంతకల్లు రైల్వే డివిజన్‌లో అత్యంత ప్రాధాన్యమైన వాడి సెక్షన్‌ను నాలుగు లైన్లుగా మార్చేందుకు అనుమతులను ఇచ్చింది. ఈ లైన్ ఇప్పటికే డబ్లింగ్ పూర్తయి వినియోగంలో ఉంది. పెరుగుతున్న రైళ్ల ట్రాఫిక్, సరుకు రవాణా అవసరాల దృష్ట్యా ముంబై-చెన్నై మార్గంలో ఉన్న గుంతకల్లు-వాడి సెక్షన్ క్వాడ్రప్లింగ్ లైన్‌గా మార్పుచేయడానికి మార్గం సుగమమైంది. కాగా గుంతకల్లు-వాడి సెక్షన్‌లోపాటు దేశంలో మరో రెండు రైల్వే రూట్లను కూడా నాలుగు లైన్లుగా అభివృద్ధిపరచాలని కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. నగద-మధుర రైల్వే లైన్‌కు రూ. 16,403 కోట్లు, బుర్హ్వాల్-సీతాపూర్ రైల్వే లైన్ క్వాడ్రప్లింగ్‌కు రూ. 2,276 కోట్లు కేటాంచింది.పెరగనున్న సరుకు రవాణా సామర్థ్యం గుంతకల్లు-వాడి రైల్వే సెక్షన్‌లో లైన్ క్వాడ్రప్లింగ్ కావడం వల్ల ఎక్స్‌ప్రెస్ రైళ్ల ట్రాఫిక్‌కు ఎంతో అనుకూలత ఏర్పడనుంది. సరుకు రవాణా సదుపాయాలలో గణనీయమైన అభ్యున్నతి కలుగుతుంది. బొగ్గు, ఆహార ధాన్యాలు, సిమెంటు, పెట్రోలు, స్టీల్, ఇనుము, ఎరువులు, బాక్సైట్ తదితర సరుకుల రవాణా సమయం, ఉత్పత్తి వ్యయాలలో ఎంతో పొదుపు సాధ్యపడుతుంది. ఈ లైన్ల వల్ల దాదాపు రూ. 60 మెట్రిక్ టన్నుల అదనపు సరుకు రవాణా సాధ్యపడుతుందని రైల్వే శాఖ భావిస్తోంది. వాడి మార్గంలో నాలుగు లైన్ల ట్రాక్ అందుబాటులోకి వస్తే ముంబై-చెన్నై మార్గంలో ఎక్స్‌ప్రెస్




రైళ్ల వేగం పెరుగుతుంది.ప్రయాణ సమయాలు కూడా గణనీయంగా తగ్గుతాయి. కాగా ప్రస్తుతం కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన మూడు రూట్ల క్వాడ్రప్లింగ్ లైన్ల వల్ల రాష్ట్రంలోని కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానం, మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మఠం, దేశంలోని మహాకాళేశ్వర్, రణతంబోర్ జాతీయ ఉ ద్యానవనం, కునో జాతీయ ఉద్యానవనం, కియోలాడియో జాతీ య ఉద్యానవనం, మధుర జాతీయ ఉద్యానవనం, శ్యాంనాథ్ దేవస్థానం, నైమిశారణ్యం (నీమ్సర్) తదితర ప్రముఖ పర్యాటక ప్రదేశాలకు రైలు కనెక్టివిటీ మెరుగుపడుతుందని రైల్వే శాఖ పేర్కొంది. ఈ మూడు లైన్లు ఏపీ, తెలంగాణ, కర్ణాటక, యూపీ, ఎంపీ, రాజస్థాన్ రాష్ట్రాల్లోని 19 జిల్లాల్లో విస్తరించి ఉన్నాయని తెలిపింది.

# ఒక గ్రామం.. ఒక నెల

## భూ సమస్యల పరిష్కారానికి కొత్త కార్యక్రమం
## ప్రజల వద్దకే రెవెన్యూ, ఇతర అధికారులు
## ప్రతి గురువారం మండలంలో ఓ గ్రామానికి
## నెలలో నాలుగు దఫాలుగా సందర్శన
## ఈ నెల నుంచే రాష్ట్రమంతా అమలు
## కలెక్టర్లదే పర్యవేక్షణ.. సీసీఎల్ఏ మార్గదర్శకాలు

**క్రైం కౌంటర్ న్యూస్,మే 07** రాష్ట్రంలో రైతాంగం, భూ యజమానులు ఎదుర్కొంటున్న తీవ్రమైన భూ సమస్యల పరిష్కారంపై రెవెన్యూ శాఖ స్పష్టమైన కార్యాచరణ రూపొందించింది. మండలంలో సగటున ఒక గ్రామంలో ఉన్న భూ సమస్యలను ఒక నెలలో పరిష్కరించేందుకు కొత్త కార్యక్రమం రూపొందించింది. 'ఒక నెల, ఒక గ్రామం, నాలుగు దఫాలుగా గ్రామ సందర్శన' పేరుతో ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని నిర్ణయించింది. గత ఏడాది డిసెంబరు నుంచి నెల్లూరు జిల్లాలో పైలట్ ప్రాజెక్టులో భాగంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. ఈ నెల నుంచే దీన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు భూ పరిపాలనా ప్రధాన కమిషనర్ జి.జయలక్ష్మి తాజాగా మార్గదర్శకాలు జారీ చేశారు. రాష్ట్రంలో అనేక రకాల భూ సమస్యలు ఉన్నాయి. ప్రజలు తమ సమస్యలపై నిరంతరం పీజీఆర్ఎ?సలో ఏకరువు పెడుతున్నారు. వాస్తవానికి వీటికి గ్రామ, మండల స్థాయిలోనే పరిష్కారం చేయాల్సి ఉంది. అయితే రెవెన్యూ అధికారులు ఓ పట్టాన ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదన్న విమర్శలున్నాయి. ఆఫీసులో పరిష్కరించాల్సిన సమస్యలను కూడా పెండింగ్‌లో పెడుతూ నిరంతరం రైతులను తిప్పించుకుంటున్నారు. విసిగివేసారిన రైతులు కొందరు రెవెన్యూ ఆఫీసుల ముందే ఆందోళనలు చేస్తున్నారు. అయినా పరిష్కారం కావడం లేదని సహనం కోల్పోయిన రైతులు కొందరు రెవెన్యూ ఆఫీసుల ముందే ఆత్మహత్యలు చేసుకున్న ఉదంతాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో గ్రామాల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి రెవెన్యూ యంత్రాంగాన్ని ప్రజల వద్దకే పంపించి నెల రోజుల వ్యవధిలో పరిష్కరించాలన్నది ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం.
నెలలో నాలుగుసార్లు గ్రామానికిఒక నెల, ఒక గ్రామం కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ అధికారులు తహశీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, మండల సర్వేయర్‌తో పాటు ఎంపీడీవో, ఇంకా జలవనరులు, పంచాయతీరాజ్, గ్రామీణభివృద్ధి శాఖల ఇంజనీర్లు, అటవీ, దేవదాయ శాఖల అధికారులు బృందంలో సభ్యులుగా ఉంటారు. ఒక నెలలో నాలుగు దఫాలుగా ప్రతి గురువారం అధికారుల బృందం మండలంలో ఓ గ్రామానికి వెళ్తుంది.తొలి దఫా వెళ్లినప్పుడు ప్రజల భూ సమస్యలను నమోదు చేస్తారు. ఇందులో భాగంగా అసైన్డ్ భూములు, 22(ఏ) జాబితాలో ఉన్న భూములు, సరిహద్దు తగాదాలు, సర్వే నంబర్లలో లోపాలు, కుటు ంబ సభ్యుల మధ్య పంపకం సమస్యలను నమోదు చేసుకుంటారు.రెండో దఫా పర్యటనకు వెళ్లినప్పుడు భూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ఇచ్చిన పిటిషన్ల పురోగతి గురించి తెలియజేస్తారు. అవసరాన్ని బట్టి క్షేత్రస్థాయి పరిశీలన చేయిస్తారు.మూడో దఫా పర్యటనలో రైతులు, భూ యజమానులు ఇచ్చిన పిటిషన్లకు పరిష్కారం చూపుతారు. గ్రామంలో రైతులు, భూ యజమానులు ఇచ్చిన పిటిషన్ల పరిష్కారం పూర్తయిందని తెలియజేస్తూ ఉత్తర్వులు ఇస్తారు. సమస్యల పరిష్కారం అంటే.. రికార్డుల సవరణ, ఈకేవైసీ వంటివి పూర్తిచేస్తారు. నాలుగో దఫా అంటే చివరి సందర్శనకు వెళ్లినప్పుడు గ్రామంలో సభ నిర్వహిస్తారు. పిటిషన్ల పరిష్కారంపై అధికారులు స్పష్టత ఇస్తారు. పిటిషన్ల స్వీకరణ, పరిష్కారం, వాటిల్లో ఉన్న సమస్యలను ప్రజల సమక్షంలో ఉంచుతారు. న్యాయపరమైన చిక్కులు ఉన్నవి లేదా కోర్టు కేసుల్లో పెండింగ్‌లో ఉన్నవి మిన హా మిగిలిన పిటిషన్లను పరిష్కారం చేయాలన్న ఆదేశాలు స్పష్టంగా ఉన్నాయి. ఈ దిశగా పిటిషన్ల పరిష్కారం జరగనుంది.
ఏయే అంశాలకు పరిష్కారం చూపిస్తారంటే..అధికారులు గ్రామ పర్యటనకు వచ్చినప్పుడు ప్రజలు తమ భూ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి. సీసీఎల్ఏ ఈ విషయంలో స్పష్టత ఇచ్చారు. మ్యుటేషన్ సవరణలు, క్రయ, విక్రయాల ద్వారా జరగాల్సిన మ్యుటేషన్లు, నోషనల్ ఖాతాలను రెగ్యులర్ ఖాతాలుగా మార్చడం, జీరో ఖాతాలను రెగ్యులర్ ఖాతాలుగా మార్చడం, సాదాబైనామాల క్రమబద్ధీకరణ, రీ సర్వే సమస్యలు, ఎఫ్-లైన్ పిటిషన్లు, సరిహద్దు వివాదాలు, తగాదాలు, పొలం గట్లు, రహదారి వివాదాలు, కుటుంబంలో ఉమ్మడి భూముల్లో ఉన్న వివాదాలు, ఎల్‌పీఎమ్‌లో సర్వే నంబర్ల సవరణ, ప్రభుత్వ భూముల ఆక్రమణ, అసైన్డ్ భూముల ఆక్రమణ కేసులు, చుక్కల భూముల నిర్ధారణ, మిస్ అయిన సర్వే నంబర్లు వంటి అంశాలను రైతులు అధికారుల దృష్టికి తీసుకెళ్లి లిఖితపూర్వక పిటిషన్లు ఇవ్వాలి.
కలెక్టర్ల పర్యవే క్షణఈ కార్యక్రమం అమలును జిల్లా కలెక్టర్లు స్వీయపర్యవేక్షణ చేయాలి. గ్రామంలో రైతుల నుంచి తీసుకొనే ప్రతీ పిటిషన్‌ను రికార్డుల్లో ఎక్కించాలి. ఇది వీఆర్వో, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ల బాధ్యత. పిటిషన్ల పరిష్కారంపై తహశీల్దార్, సర్వేయర్లు క్షేత్రస్థాయి తనిఖీలు చేయాలని సీసీఎల్ఏ స్పష్టం చేశారు. ఒకవేళ రైతులు ఇచ్చిన పిటిషన్ పరిష్కారమైనట్లు ముగించేస్తే, ఆ విషయాన్ని రైతుకు లిఖితపూర్వక సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. ప్రతీ పిటిషన్‌ను విధిగా పీజీఆర్ఎస్ పరిధిలోకి తీసుకురావాలి. సబ్‌కలెక్టర్, ఆర్డీవోలు ప్రతీ వారం ఒక గ్రామంలోని సమస్యల పురోగతిపై సమీక్ష చేయాలి. కలెక్టర్లు ప్రతి వారం ఈ అంశంపై సమీక్ష చేయాలి. ఈ కార్యక్రమం అమలులో వచ్చే ప్రధాన సమస్యలు, ఎక్కువ మందిని ఇబ్బందిపెడుతున్న అంశాలను గుర్తించి సీసీఎల్ఏ, రెవెన్యూ శాఖ దృష్టికి తీసుకురావాలి.



# ఎల్ ఓ సి అందజేత

**కావలి కంచర్ల మల్లికార్జున రావు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,**శాసనసభ్యులు దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి చేతుల మీదుగా దగదర్తి మండలం, ఉలవపాళ్ళ గ్రామానికి చెందిన కోనపరెడ్డి వినయ్ కుమార్‌కు ఎల్‌ఓసి ద్వారా ఆర్థిక సహాయంను అంద జేశారు.ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో వినయ్ కుమార్ తలకు తీవ్ర గాయాలు కావడంతో ఆయన మెడికవర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. డాక్టర్ల సూచనల మేరకు అత్యవసర శస్త్రచికిత్స అవసరమవడంతో చికిత్స ఖర్చుల నిమిత్తం రూ.4,03,268/-లను ఎల్ ఓ సి ద్వారా మంజూరు చేసి అంద జేశారు.ఈ సందర్భంగా ఆయన బాధితుడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# 53 రకాల యంత్ర పరికరాలు మంజూరు



**క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,**మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో రైతు సేవా కేంద్రాల సిబ్బంది కి సమావేశాన్ని మండల వ్యవసాయాధికారి అబ్దుల్ రహీం ఏర్పాటు చేశారు. ప్రస్తుతం వ్యసాయ యాంత్రీకరణ పథకం కింద మండలానికి 53 వివిధ రకాల వ్యవసాయ యంత్ర పరికరాలు మంజూరు అయ్యనీ తెలిపారు. ఇందుకుగాను రూ 21.09 లక్షల నిధులు కేటాయించారని తెలిపారు. అవసరమైన రైతులు ఆన్లైన్ విధానం లో తామే నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ ప్రక్రియలో రైతులకు అవసరమైన సహాయాన్ని రైతు సేవా కేంద్రాల సిబ్బంది అందిస్తారని తెలిపారు. లబ్ధిదారులను ఆన్లైన్ లాటరీ పద్ధతిలో ఎంపిక చేయడం జరుగుతుందని వివరించారు.

# శక్తి యాప్ తో మహిళలకు భద్రత ఎస్సై విశ్వనాథరెడ్డి



**క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా....** మార్కాపురం పట్టణం లో నేరాలపై విద్యార్థినులు ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, తమ భద్రత తమ చేతుల్లోనే ఉందని, అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్ ద్వారా ఒక్క క్లిక్‌తోనే పోలీసుల సహాయం పొందవచ్చని, అలాగే తమ లొకేషన్‌ను వెంటనే పోలీసులతో పంచుకోవచ్చని మార్కాపురం పట్టణ ఎస్సై విశ్వనాథరెడ్డి విద్యార్థునులకు వివరించారు. గురువారం స్థానిక ఇందిరా ఇంజనీరింగ్ కళాశాలలో శక్తి యాప్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ ఎక్కడైన మహిళలు ఒంటరిగా ఉండి ఇతరులతో ఇబ్బందులు పడే పరిస్థితులు తలెత్తినప్పుడు శక్తి టీమ్‌కు సమాచారం అందించాలన్నారు. ఎవరైనా మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినా, అఘాయిత్యాలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళల భద్రతకై ప్రభుత్వం చేపడుతున్న చర్యలను, శక్తి యాప్ గురించి, బాల్య వివాహాలు, రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాల నివారణపై అవగాహన కల్పించారు. మహిళలు గృహహింసకు గురైనప్పుడు చేయవలసిన చర్యలను ఆయన వివరించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ శంకర్ బాబు మాట్లాడుతూ ప్రతి మహిళ తమ ఫోన్ లో శక్తి యాప్‌ను డౌనలోడ్ చేసుకుంటే ఆపదల సమయంలో పోలీసుల సాయం పొందవచ్చని అన్నారు. హింసాత్మక ఘటనల నుంచి మహిళలు రక్షణ పొందవచ్చని అన్నారు. ఏదైనా ప్రమాదం తలెత్తితే యాప్ ఓపెన చేసి ఎస్ఓఎస్ బటనను నొక్కితే.. బాధితులు ఉన్న లోకొషనను పోలీసులు గుర్తించి, తక్షణమే స్పందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, శక్తి టిమ్ సభ్యులు విద్యార్థునులు పాల్గొన్నారు.....



**క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా....**జంగంగుంట్లలో అవగాహన సమావేశం నిర్వహించిన ఎస్సై శివకృష్ణారెడ్డి కంభం మండలంలోని జంగంగుంట్ల గ్రామంలో ఈరోజు గురువారం కంభం మండలం ఎస్సై ఎ.శివకృష్ణారెడ్డి గ్రామస్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.ఇంకా మహిళలపై నేరాలు, సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కల్పించారు. అపరిచితుల మాటలను నమ్మవద్దని, అనుమానస్పద వ్యక్తులను గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు....

# శిక్షణ కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ



**క్రైం కౌంటర్ ప్రతినిధి కందుకూరు** టౌన్ సబ్ కలెక్టర్ కార్యాలయం లో డివిజనల్ టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేయడంతో పాటు కిషోరి వికాసం బంగారు బాల్యం ,ప్రకాశం యువ సాతి మిషన్ గురించి సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమము కమిటీని గురువారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ హిమవంశీ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ఉన్న అధికారులందరూ మండల అధికారులకు ఆదేశాలు ఇచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిడిపిఓ ఉషారాణి మాట్లాడుతూ వేసవి సెలవుల శిక్షణ కార్యక్రమంలో కిషోర్ బాల బాలికల సాధికారత మన అందరి బాధ్యత అని 12 థీమ్స్ గురించి వివరించారు. కిషోరి వికాసం వేసవి సెలవుల శిక్షణా కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమశీ లోడివిజనల్ లెవెల్ అధికారులు డి ఎల్ డి ఓ, డివిజన్ లెవెల్ పంచాయతీ అధికారి, మెడికల్ , డి.ఎస్.పి, అసిస్టెంట్ లేబర్ కమిషనర్, డిప్యూటీ డిఇఓ, సిడిపిఓ ఉలవపాడు, ప్రొటెక్షన్ డిసిపియు యూనిట్ అధికారులు పాల్గొన్నారు

# తిరుమలకు చేరుకున్న స్టడీ టూర్ కమిటీ చైర్మన్ ఎంపీ మాగుంట



**ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,**గృహ పట్టణ వ్యవహారాల కమిటీ స్టడీ టూర్ లో భాగంగా తిరుమల కి చేరుకున్న కమిటీ చైర్మన్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు శ్రీ మాగుంట శ్రీనివాసులురెడ్డి గారు.

# పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘిస్తే పదవులు కోల్పోతారు: మంత్రి లోకేశ్



**క్రైం కౌంటర్ న్యూస్,మే 07** టీడీపీ క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌ల సమావేశంలో మంత్రి లోకేశ్ పార్టీ నేతలకు హెచ్చరికలు జారీ చేశారు. వ్యక్తుల కంటే పార్టీయే శాశ్వతమని, పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘిస్తే పదవులు కోల్పోతారని హెచ్చరించారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ప్రభుత్వ కొనసాగింపు అత్యంత అవసరమని, ప్రతి ఓటును కీలకంగా పరిగణించాలన్నారు. ఓటర్లను గౌరవించాలని, ప్రజల్లోకి వెళ్లాలని ఆయన సూచించారు. 2027లోపు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో పర్యటిస్తానన్నారు.

# 2 లక్షల కోట్ల పెట్టుబడులు

## 39 వేల మందికి ఉద్యోగ అవకాశాలు
## పలు ప్రతిపాదనలకు ఎస్ఐపీబీ గ్రీన్‌సిగ్నల్
## విశాఖలో లక్ష కోట్లతో రిలయన్స్ డేటా సెంటర్
## 51 వేల కోట్లతో సత్యసాయి జిల్లాలో సోలార్ పవర్
## కడపలో 12 వేల కోట్లతో అదానీ ఇంధన ప్రాజెక్టు
## తిరుపతిలో 2,500 కోట్లతో ఎన్‌ఫీల్డ్ యూనిట్
## అనుమతుల వేగంలో ఏపీ బ్రాండ్ కనబడాలి
## ప్రతిపాదనలన్నీ కార్యరూపం దాల్చాలి
## అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం




**క్రైం కౌంటర్ న్యూస్,మే 07** రాష్ట్రానికి పెట్టుబడులు భారీగా వెల్లువెత్తాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో బుధవారం జరిగిన 17వ రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) సమావేశంలో పలు కంపెనీల ప్రతిపాదనలకు ఆమోదముద్ర పడింది. 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడితో విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్‌కు గత నెలలో ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. అమెరికా వెలుపల గూగుల్ ఇంత భారీ పెట్టుబడి పెట్టడాన్ని ప్రపంచమంతా ఆశ్చర్యంగా చూసింది. ఈ ఆశ్చర్యం నుంచి తేరుకోక ముందే.. గూగుల్‌ను మించి విశాఖలో రిలయన్స్ సంస్థ రూ. 1,08,010 కోట్లతో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. అలాగే శ్రీ సత్యసాయి జిల్లాలో రూ. 51,000 కోట్లతో సోలార్ పవర్ ప్లాంట్‌ను, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్‌ను కూడా రిలయన్స్ స్థాపిస్తుంది. ఈ పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. అలాగే కడపలో రూ. 12,287 కోట్లతో అదానీ హైడ్రో ఎనర్జీ పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టుకు, తిరుపతిలో రూ. 2,500 కోట్లతో రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటారు సైకిల్ తయారీ యూనిట్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వీటితో పాటు పలు పెట్టుబడులకు ఎస్ఐపీబీ సమావేశం ఆమోద ముద్ర వేసింది. ఈ ప్రాజెక్టులతో రాష్ట్రానికి రూ. 2,01,023 కోట్ల పెట్టుబడులు వస్తాయి. వీటితో 39,000 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి.

ప్రతి ఒప్పందమూ గ్రౌండ్ కావాలి: సీఎం

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి వచ్చిన ప్రతి ప్రతిపాదనకు ఆమోదం తెలపాల్సిందేనని, ప్రతి ఒప్పందమూ గ్రౌండ్ కావాల్సిందేనని పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, ఐటీ, ఎలక్ష?ట్రనిక్స్ శాఖల అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఒక పారిశ్రామిక ప్రతిపాదన రాష్ట్రానికి వచ్చాక అనుమతుల నుంచి పరిశ్రమ స్థాపన దాకా నిర్దిష్ట కాలంలో పూర్తయ్యేలా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. ప్రభుత్వ పరంగా ఇవ్వాల్సిన అనుమతుల విషయంలో ఒక్క రోజు కూడా ఆలస్యం జరిగేందుకు వీల్లేదన్నారు. అనుమతుల మంజూరులో 'ఏపీ బ్రాండ్' స్పష్టంగా కనిపించాలని సూచించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఇతర రాష్ట్రాలతో పోటీ పడాలంటే మన రాష్ట్రం విభిన్నంగానూ, వేగంగానూ నిర్ణయాలు తీసుకోవాల్సి ఉందని చెప్పారు. పెట్టుబడులను ఆమోదించడంలో ఇతర రాష్ట్రాల కంటే ఏపీ ఎంత భిన్నంగా వ్యవహరిస్తుందో ప్రాక్టికల్‌గా నిరూపించాలంటూ కర్తవ్యబోధ చేశారు. రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలు తీసుకురావాలన్న తపన ఉన్న అధికారులను నియమించుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.

ఎంఎస్ఎంఈలు కీలకం

'ఒక కుటుంబం.. ఒక పారిశ్రామికవేత్త' అంశాన్ని అధికారులు చిత్తశుద్ధితో అమలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు ఎంత ప్రాధాన్యం ఇస్తున్నామో అంతే స్థాయిలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా (ఎంఎస్ఎంఈ) ప్రాజెక్టులకూ ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఎంఎ?సఎంఈలకు ప్రోత్సాహం అందిస్తే, ప్రతి ఇంట్లోనూ ఒక ఔత్సాహిక పారిశ్రామికవేత్తను ప్రోత్సాహించే వీలుంటుందని వివరించారు. పారిశ్రామిక ప్రాంతాలన్నింటికీ గ్యాస్ పైప్‌లైన్ అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఆహార తయారీ పరిశ్రమ రంగానికి రాష్ట్రంలో ఎక్కువగా అవకాశాలున్నాయని చంద్రబాబు చెప్పారు. ఈ రంగంలో పెట్టుబడులను ప్రోత్సహించి, వాటిని గ్రౌండ్ చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఆయిల్ పాం, కొబ్బరి, కోకో, మామిడి సహా పలు పంటలకు వాల్యూఎడిషన్ చేసేలా రైతులకు అవగాహన కల్పించడం ద్వారా వారికి మేలు కలుగుతుందన్నారు. ఈ సమావేశంలో మంత్రులు టీజీ భరత్, అచ్చెన్నాయుడు, సుభాశ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. వర్చువల్‌గా మంత్రి పయ్యావుల కేశవ్ హాజరయ్యారు.

ఇంధన రంగంలో వచ్చిన ప్రతిపాదనలు..

శ్రీ సత్యసాయి జిల్లాలో రూ. 51 వేల కోట్లతో రిలయన్స్ సంస్థ సోలార్ పవర్ ప్రాజెక్టు. 20000 మందికి ఉద్యోగాలు.

క్లీన్ రెన్యూవబుల్ ఎనర్జీ హైబ్రీడ్ త్రీ లిమిటెడ్ నంద్యాలలో రూ. 155 కోట్ల పెట్టుబడితో 40 మందికి ఉద్యోగాలు.

క్లీన్ రెన్యూవబుల్ ఎనర్జీ హైబ్రీడ్ ట్వల్వ్ లిమిటెడ్ అనంతపురం జిల్లాలో రూ. 779 కోట్ల పెట్టుబడులు. 125 మందికి ఉద్యోగాలు.

క్లీన్ రెన్యూవబుల్ ఎనర్జీ హైబ్రీడ్ థర్టీన్ లిమిటెడ్ అనంతపురం జిల్లాలో రూ. 779 కోట్ల పెట్టుబడులు. 125 మందికి ఉద్యోగాలు.

అదానీ హైడ్రో ఎనర్జీ ఎలెవన్ కడప జిల్లాలో పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టు రూ. 12,287 కోట్ల పెట్టుబడి. 3,375 మందికి ఉద్యోగాలు.

యమాన్కో ఇండియా ప్రై.లి. తిరుపతి జిల్లాలో గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్‌కు రూ. 9,398 కోట్ల పెట్టుబడి. 5,820 మందికి ఉద్యోగాలు.

అమృతశ్రీ బయో సీఎన్జీ సంస్థ విజయనగరంలో రూ. 89 కోట్ల పెట్టుబడి. 402 మందికి ఉద్యోగాలు

ఐటీ రంగంలో వచ్చిన ప్రతిపాదనలు..

రిలయన్స్ సంస్థ విశాఖలో 1,08,010 కోట్లతో డేటా సెంటర్. 1,000 మందికి ఉద్యోగాలు.

క్యారియర్ ఎయిర్ కండిషన్స్ తిరుపతి జిల్లాలో బల్క్ చిల్లర్స్ తయారీ యూనిట్‌కు రూ. 863 కోట్ల పెట్టుబడి. 721 మందికి ఉద్యోగాలు.



## ఎంపీ మాగుంట ను కలిసిన ఆర్ఎస్పి సుందర్ సింగ్

**ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,** నగరములోనిరామ్ నగర్ లోని మాగుంట కార్యాలయంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి నుమర్యాదపూర్వకంగా కలసి పలు రైల్వే బ్రిడ్జిల గురించి రైల్వే అధికారి రైల్వే సేఫ్టీ ప్రాజెక్ట్ ఇంజనీర్సుందర్ సింగ్ చర్చించారు. ఈ కార్యక్రమంలో మారి టైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య పాల్గొనారు.

## తిరుమల లడ్డూ వివాదం.. ఏకసభ్య కమిషన్ నివేదికపై కమిటీ

**క్రైం కౌంటర్ న్యూస్,మే 07** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో వాడే నెయ్యి కల్తీ వ్యవహారంపై ఏకసభ్య కమిషన్ నివేదికపై చర్యలు తీసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం కమిటీని నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ సాయి ప్రసాద్ జీవో నంబర్ 900ను జారీ చేశారు. ఏకసభ్య కమిషన్ నివేదికలో బయటపడిన అంశాలు, సిఫార్సులను వివరంగా అధ్యయనం చేయాలని ఆదేశించింది. పాలనాపరంగా అధికారులపై తీసుకోవాల్సిన క్రమశిక్షణ చర్యలు, న్యాయపరంగా ముందుకు వెళ్లాల్సిన అంశాలపై సూచనలు చేయాలని కమిటీకి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.ఏకసభ్య కమిషన్ నివేదికలోని నిర్ణీత కాల వ్యవధిలో అమలు చేయాల్సిన అంశాలను సూచించాలని ప్రభుత్వం తెలిపింది. ఈ సిఫార్సులను అమలు చేసేందుకు తగిన పర్యవేక్షణ యంత్రాంగం ఏర్పాటు చేయడం వంటి అంశాలపై కమిటీ సూచనలు ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. కమిటీ తన నివేదికను వారం రోజుల్లో ప్రభుత్వానికి సమర్పించాలని జీవోలో స్పష్టంగా సూచించింది.



## మిషన్ ఎయిడ్స్ సురక్ష కార్యక్రమం 95.95.99 లక్ష్యం



**క్రైమ్ కౌంటర్ న్యూస్.....** మిషన్ ఎయిడ్స్ సురక్ష కార్యక్రమం 95.95.99 లక్ష్యం ను జిల్లా డిసెంబర్ ఒక్కటవ2026 లోపు చేరుకోవాలి ఈ లక్ష్యం చేరుకోవాలి అంటే స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వం, సంస్థలు క్షేత్రస్థాయి వరకు చిత్తశుద్ధితో పని చేయాలని ప్రకాశం నెల్లూరు మార్కాపురం జిల్లా ల హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ నిర్మూలన సమీకృత వ్యూహం (దిశా ) క్లస్టర్ ప్రివెన్షన్ మేనేజర్ ఎస్కే అమీన్ పేర్కొన్నారు ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్ర ఉమ్మడి జిల్లాల వైద్య ఆరోగ్యశాఖ అదేసరాం గురువారం హెల్ప్ పి యు మేదరమెట్ల ప్రధాన కార్యాలయంలో అద్దంకి నాగులప్పలపాడు కొరిశపాడు మార్టూరు మండలాల ఔట్రిచ్ వర్కర్లకు, పి ఈ లకు హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ నిర్మూలన హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులకు చేపడుతున్న కార్యక్రమాలపై హెల్ప్ పి యు మేదరమెట్ల ప్రాజెక్ట్ డైరెక్ట్ బి వి సాగర్ అధ్యక్షతనసమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది క్లస్టర్ ప్రెవేనిష్ మేనేజర్ ఎస్ కే అమీన్ మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు రోజురోజుకీ జిల్లాలో పెరుగుతున్నారని వ్యాధిగ్రస్తులను గుర్తించడంలో ప్రివెన్షన్ యూనిట్లో పనిచేసే పీర్ ఎడ్యుకేటర్స్ క్రియాశీలకమైన పాత్రని మీరు హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల్లో వ్యాధి సంక్రమించిన కొద్ది రోజులు వారిని గుర్తించినట్లయితే వారికి అన్ని వైద్య పరీక్షలు చేసి వారికి ప్రభుత్వం ద్వారా ఏఆర్టి సెంటర్ ద్వారా మందులు వాడకం ప్రారంభించడం జరుగుతుందని తద్వారా వారు ఎక్కువ కాలం జీవించే అవకాశం ఉందని, తద్వారా మీరు ఒక ప్రాణం కాపాడిన వారు అవుతారని పేర్కొన్నారు, హెల్ప్ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి ఎన్ వి ఎస్ రామ్మోహన్ మాట్లాడుతూ కొత్తగా సెక్స్ వృత్తి లోకి వచ్చే వారిని గుర్తించాలని వారికి సుఖ వ్యాధులు వ్యాప్తి చెందకుండా హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాప్తి చెందకుండా కండోమ్ వినియోగంపై వారికి అవగాహన కలిగించాల్సిన, అంతేకాకుండా వారితో సెక్స్ పాల్గొంటాకు వచ్చేటటువంటి వారిని కూడా గుర్తించి వారికి కూడా వారికీ కూడా వైద్య పరీక్షలు చేపించాలి అని, హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి అనేది యువతకు ఎక్కువగా సంక్రమిస్తుందని దీనికి ప్రధాన కారణం మాదకద్రవ్యాలకు బానిసలై విచ్చలవిడి శృంగారంలో పాల్గొనడం జరుగుతుందని ఎప్పటికప్పుడు సిబ్బంది జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారు ఆంధ్రప్రదేశ్ నియంత్రణ సంస్థ వారు జిల్లాల వైద్యాధిక శాఖ వారు దిశా వారు హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి నిర్మూల కొరకు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోటంలో సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని, ఇది ఒక ఉద్యోగం లాగా కాకుండా ఒక సామాజిక సేవ గా భావించి పనిచేయాలి అని సెక్స్ వర్కర్ పిల్లలు విద్యా వైద్యం ప్రభుత్వ పథకాలుచేరువ ఆయె విధం గా చూడాలి అని పేర్కొన్నారు బాపట్ల, పల్నాడు, ప్రకాశం మార్కాపురం, జిల్లాల హెచ్ ఐ వి డఎయిడ్స్ నిర్మూలన,నియంత్రణ సమీకృత వ్యూహం (దిషా ) క్లస్టర్ ప్రివెన్షన్ ఆఫీసర్ పి కిరణ్ కుమార్ మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులు క్రమం తప్పకుండా మందులు వాడుతున్న విధంగా చూడాలని వారికి ఎప్పటికప్పుడు ప్రభుత్వ వైద్యశాలలో వైద్య పరీక్షలు నిర్వహించాలని, ట్రాన్స్ జెండర్స్ మీ ప్రాంతంలో గుర్తించి వారికి ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు చేరువయ్యే విధంగా, మరియు వారికి ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించి వాళ్లు ఎవరైనా హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధికి గురైనట్లుగా తెలిస్తే వారికి వారికి వైద్య సేవలు అందించడంలో సిబ్బంది తగు సూచన సలహాలు వారు చేయాలని హెచ్ఐవి ఎయిడ్స్ బాధితుల యొక్క వివరాలు గోప్యంగా ఉంచాలని, హెచ్ఐవి ఎయిడ్స్ జాతీయ టోల్ ఫ్రీ 1097 పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించాలని, హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మూలన కొరకు అవగాహన కార్యక్రమాలు నిరంతర క్షేత్రస్థాయిలో ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో హెల్ప్ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి ఎన్విఎస్ రామ్మోహన్ హెల్ప్ పి.యు ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. వి సాగర్, ప్రోగ్రాం మేనేజర్ బి దుర్గ సురేంద్ర, ఎం. ఈ. ఏ, పి. మహేష్ ఔట్రిచ్ వర్కర్లు వి మల్లేశ్వరి ఆర్ కృష్ణవేణి, టి దుర్గా భవాని, ఎం మల్లేశ్వరి, ఎస్ కే ఫామిత, టి శ్రావణి వివిధ మండలాల పి. ఈ పాల్గొన్నారు.....

## ఆర్ఎంపీ వైద్యం వికటించి ఎనిమిదేళ్ల బాలిక మృతి

**క్రైమ్ కౌంటర్ న్యూస్...** బుట్టాయగూడెం మండలం కోర్సవారిగూడెంలో ఆర్ఎంపీ చేసిన వైద్యం వికటించి ఎనిమిదేళ్ల బాలిక మృతి చెందింది. బాలికకు జ్వరం రావడంతో తల్లిదండ్రులు తొలుత దొరమామిడి పీహెచ్‌సీకి తరలించగా సాధారణ జ్వరమని వైద్యులు చికిత్స అందజేశారు. ఆపై జ్వరం వస్తూ.. తగ్గుతుండడంతో జీడిపూడికి చెందిన ఆర్ఎంపీ రమేశ్ మూడు రోజుల పాటు బాలికకు చికిత్స అందించాడు. పరిస్థితి విషమించడంతో జంగారెడ్డిగూడెం ప్రైవేట్ ఆసుపత్రికి ఆర్ఎంపీ రిఫర్ చేశాడు. అక్కడి తీసుకెళ్లగా రాజమండ్రికి తీసుకెళ్లాలని వైద్యులు సూచించారు. దీంతో మెరుగైన వైద్యం కోసం రాజమండ్రి తరలిస్తూ ఉండగా కొయ్యలగూడెం సమీపంలో బాలిక మృతి చెందింది.విషయం తెలిసిన వైద్యాధికారులు ఈ ఘటనపై విచారణ చేపట్టారు. ఆర్ఎంపీ అధిక మోతాదులో మందులు ఇవ్వడం వల్లే బాలిక చనిపోయిందని అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఆర్ఎంపీ రమేశ్.. అనధికారికంగా వైద్యం చేస్తున్నాడని, అనుమతులు లేకుండా ల్యాబ్ నిర్వహిస్తున్నట్లు గుర్తించిన వైద్యాధికారులు ఈ విషయంపై ఉన్నతాధికారులకు నివేదిక పంపించారు.

# సినిమా



## తాను ఇటీవల చూసి బెస్ట్ మూవీస్ ఏంటో చెప్పిన రవిబాబు..

ప్రముఖ నటుడు, దర్శకుడు రవిబాబు ఇటీవల ఒక ఇంటర్వ్యూలో భారతీయ చలనచిత్ర రంగంపై తన లోతైన విశ్లేషణను పంచుకున్నారు. ముఖ్యంగా హిందీ, తెలుగు సినిమాల మధ్య ఉన్న వ్యత్యాసాలను, ప్రస్తుత జనరేషన్ జీ ప్రేక్షకులను ఆకర్షించడంలో చిత్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న సవాళ్లను ఆయన వివరించారు. రవిబాబు ఇటీవల చూసిన హిందీ చిత్రాలైన చావా, దురందర్ సినిమాలను ఎంతగానో ప్రశంసించారు. ఈ సినిమాలు తమ కథనాన్ని, విజువల్స్‌ను నిజాయితీగా నమ్మి, రియలిస్టిక్‌గా జనానికి చేరువ చేయడానికి ప్రయత్నించాయని ఆయన అన్నారు. ముఖ్యంగా ఈ చిత్రాలలో నటీనటుల ప్రదర్శనలు అద్భుతంగా ఉన్నాయని ఆయన కొనియాడారు. కష్టపడి, పకడ్బందీగా తీసిన సినిమాలు అని ఆయన అభివర్ణించారు. అయితే, తెలుగు చిత్ర పరిశ్రమలో అలాంటి ప్రయత్నాలు అంతగా కనిపించడం లేదని రవిబాబు నిరాశ వ్యక్తం చేశారు. మనవాళ్లు అంత ఎఫర్ట్ పెట్టడం లేదని ఆయన అభిప్రాయపడ్డారు.ప్రస్తుత తరం యువతను ఉద్దేశించి “జనరేషన్ జీ” అంటూ, ఈ తరం మారిపోయిందని, వారికి నచ్చే సినిమాలు వేరుగా ఉండవచ్చని ఒక ప్రశ్నను లేవనెత్తారు. అయితే, మంచి కథ ఉంటే అందరూ చూస్తారని, అది కి మాత్రమే కాదని ఆయన స్పష్టం చేశారు. ని రవిబాబు “డిస్‌కనెక్టెడ్ జనరేషన్”గా అభివర్ణించారు. ఫోన్లలోనే ఎక్కువ సమయం గడుపుతారని, ప్రపంచంతో సంబంధాలు తక్కువని ఆయన సూచించారు. దీనికి ఉదాహరణగా, రోడ్డుపై ఆటో మొరాయించి ఓ వృద్ధుడైన డ్రైవర్ కష్టపడుతుంటే, పక్కనే ఉన్న ఒక యువతి ఫోన్‌లో నిమగ్నమై, సహాయం చేయాలనే ఆలోచన కూడా లేకుండా స్క్రోల్ చేస్తూ కూర్చున్న సంఘటనను ఆయన గుర్తు చేసుకున్నారు. అయినప్పటికీ, ఆశ్చర్యకరంగా, మిలీనియల్స్ లేదా  పాపులేషన్ కంటే తరం వారే సినిమాలకు ఎక్కువ వెళ్తున్నారని గణాంకాలు సూచిస్తున్నాయని ఆయన వెల్లడించారు. కానీ తెలుగులో మనం  కోసం సినిమాలు తీయడం లేదని, ఇంకా 80లు, 90ల నాటి చిత్రాలనే అందిస్తున్నామని ఆయన అన్నారు.

తన కెరీర్‌లోని సినిమా అల్లరి తర్వాత వచ్చిన సోగ్గాడుపై అప్పట్లో విపరీతమైన అంచనాలు ఉండేవని రవిబాబు గుర్తు చేసుకున్నారు. ఈ చిత్రం పాటలు హిట్ అవ్వడం, మంచి కాంబినేషన్ కుదరడం వంటి అంశాలు సినిమాకు కలిసొచ్చాయన్నారు. సోగ్గాడు ప్రేక్షకుల అంచనాలను నిరాశపరచలేదని, విడుదలైన మొదటి వారంలోనే బడ్జెట్‌ను రికవర్ చేసుకుని గొప్ప ఓపెనింగ్ సాధించిందని తెలిపారు. ఈ సినిమా తర్వాత, దీనిని కాపీ కొట్టి అజబ్ ప్రేమ్ కీ గజబ్ కహానీ పేరుతో హిందీలో తమ అనుమతి లేకుండా రీమేక్ చేశారని ఆయన వెల్లడించారు. 2004-05 కాలంలో కాపీరైట్ చట్టాలు ఇప్పుడున్నంత బలంగా లేకపోవడంతో తాము పెద్దగా పట్టించుకోలేదని ఆయన వివరించారు. తన చిత్రాలైన లడ్డు బాబు, అదుగో గురించి అడిగినప్పుడు, ఆయన ఏ సినిమా పట్ల బాధపడలేదని బదులిచ్చారు. ప్రతి చిత్రం తనకొక లెర్నింగ్ ఎక్స్‌పీరియన్స్ అని, అవి జీవితంలో ఎన్నో విషయాలు నేర్పాయని ఆయన అన్నారు. జీవితం అంటే తప్పులు చేయడం, వాటి నుండి నేర్చుకోవడం, కొత్త తప్పులు చేయడం, మళ్ళీ నేర్చుకోవడం అనే చక్రాన్ని పోలి ఉంటుందని ఆయన నమ్మారు. సినిమా రంగంలో కూడా ఇదే సూత్రం వర్తిస్తుందని ఆయన స్పష్టం చేశారు. తాను చేసిన ప్రతి సినిమా ప్రక్రియను ఎంజాయ్ చేశానని, ఎటువంటి విచారం లేదని రవిబాబు పేర్కొన్నారు. అల్లరి నరేష్‌తో తన ప్రస్తుత సంబంధాల గురించి అడగగా, ఆయనను ఈ మధ్య కాలంలో కలవలేదని రవిబాబు చెప్పారు. గతంలో లడ్డూ బాబు సినిమా కోసం నరేష్ ఒక పాత్ర కోసం చాలా కష్టపడ్డారని గుర్తు చేసుకున్నారు. ప్రత్యేకంగా ప్రోస్థెటిక్ మేకప్ వేసుకున్నప్పుడు అది మన వాతావరణానికి అనుకూలంగా ఉండదని, లోపల చెమట పట్టి చర్మం చిరాకు పెడుతుందని వివరించారు.



## పుచ్చకాయ తిన్న తర్వాత వీటిని అస్సలు తినొద్దు.

ఎండలు మండిపోతున్న వేళ.. దాహార్తిని తీర్చుకోవడానికి మనమందరం పుచ్చకాయను ఆశ్రయిస్తాం. ఇది కేవలం దాహాన్ని తీర్చడమే కాకుండా శరీరానికి కావాల్సిన పోషకాలను అందిస్తుంది. పుచ్చకాయకు ఆ ఎరుపు రంగుని ఇచ్చే ఈ సమ్మేళనం ఒక శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్. ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. క్యాన్సర్ కణాలతో పోరాడుతుంది. ఇది రక్తనాళాలను వ్యాకోచింపజేసి, రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. దీనివల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. రోగనిరోధక శక్తిని పెంచే విటమిన్ సి, కంటి చూపును మెరుగుపరిచే విటమిన్ ఎ ఇందులో పుష్కలంగా ఉన్నాయి. పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు ఎండలో అలసిపోయిన శరీరానికి తక్షణ శక్తిని ఇస్తాయి. కానీ పుచ్చకాయను కొన్ని రకాల ఆహార పదార్థాలతో కలిపి తీసుకోవడం వల్ల జీర్ణక్రియ అస్తవ్యస్తమై, తీవ్రమైన కడుపు నొప్పులు వచ్చే అవకాశం ఉందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.పుచ్చకాయతో పాటు ఈ 4 ఆహారాలు అస్సలు వద్దు

పాలు -- పాల ఉత్పత్తులు

పుచ్చకాయ తిన్న వెంటనే పాలు తాగడం లేదా పెరుగు తీసుకోవడం చాలా ప్రమాదకరం. పుచ్చకాయలోని నీటి శాతం జీర్ణ రసాలను పలుచబరుస్తుంది. పాలు జీర్ణం కావడానికి ప్రత్యేకమైన ఎంజైమ్‌లు కావాలి. ఈ రెండింటి కలయిక వల్ల కడుపులో గ్యాస్, ఉబ్బరం లేదా వాంతులు వచ్చే అవకాశం ఉంటుంది.

అధిక ప్రోటీన్ కలిగిన ఆహారాలు

పుచ్చకాయ చాలా వేగంగా జీర్ణమవుతుంది. కానీ మాంసం, గుడ్లు వంటి ప్రోటీన్ ఆహారాలు జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. ఇవి రెండూ ఒకేసారి కడుపులోకి వెళ్తే, పుచ్చకాయలోని ఫ్రక్టోజ్ పులిసిపోయి జీర్ణ వ్యవస్థపై భారం పడుతుంది.

వేయించిన -- నూనె పదార్థాలు

నూనెలో వేయించిన స్నాక్స్ తింటూ పుచ్చకాయను ముక్కలుగా తీసుకోవడం మంచిది కాదు. నూనెలోని కొవ్వును విచ్ఛిన్నం చేసే ప్రక్రియకు పుచ్చకాయలోని నీటి శాతం ఆటంకం కలిగిస్తుంది. దీనివల్ల అజీర్ణం మరియు కడుపులో బరువుగా అనిపించడం వంటి సమస్యలు వస్తాయి.

సిట్రస్ పండ్లు

పుచ్చకాయ క్షార స్వభావాన్ని కలిగి ఉంటుంది. నారింజ, నిమ్మ వంటివి ఆమ్ల స్వభావాన్ని కలిగి ఉంటాయి. ఈ రెండు విరుద్ధ స్వభావాలు కలిగిన పండ్లను ఒకేసారి తినడం వల్ల కడుపులోని జూఎ స్థాయి దెబ్బతిని అసిడిటీకి దారితీస్తుంది.



పుచ్చకాయ వల్ల కలిగే మేలు ఇదీ..

నియమాలను పాటిస్తూ పుచ్చకాయ తింటే కలిగే ప్రయోజనాలు అన్నీ ఇన్నీ కావు..

హైడ్రేషన్: ఎండదెబ్బ తగలకుండా శరీరాన్ని తేమగా ఉంచుతుంది.

రక్తపోటు నియంత్రణ: ఇందులో ఉండే లైకోపీన్ రక్తపోటును అదుపులో ఉంచుతుంది.

చర్మ సౌందర్యం: విటమిన్ ఎ, సి చర్మాన్ని మెరిసేలా చేస్తాయి, జుట్టు ఎదుగుదలకు తోడ్పడతాయి.

కండరాల ఉపశమనం: వర్కవుట్స్ తర్వాత పుచ్చకాయ రసం తాగితే కండరాల నొప్పులు తగ్గుతాయి.

జాగ్రత్తలు

పుచ్చకాయ తిన్న తర్వాత కనీసం 30 నుండి 45 నిమిషాల వరకు నీరు తాగకూడదు. రాత్రి పడుకునే ముందు పుచ్చకాయ తినడం మానుకోవాలి, ఎందుకంటే ఇందులోని నీటి శాతం వల్ల మాటిమాటికీ మూత్ర విసర్జనకు వెళ్లాల్సి వచ్చి నిద్రకు ఆటంకం కలుగుతుంది.

(గమనిక : ఈ కథనంలో అందించిన సమాచారం కేవలం మీ అవగాహన కోసం మాత్రమే. ఇందులో పేర్కొన్న ఆహార నియమాలు వివిధ అధ్యయనాలు, నిపుణుల అభిప్రాయాల ఆధారంగా ఇవ్వడం జరిగింది. వీటిని పాటించే ముందు వైద్యులను సంప్రదించడం ఉత్తమం.)

## ఎండాకాలంలో చెరుకు రసం తాగే ముందు ఈ నిజాలు తెలుసుకోండి.



సూర్యుడు నిప్పులు చెరుగుతున్న వేళ.. దాహంతో అల్లాడిపోయే బాటసారులకు రోడ్డు పక్కన ఉండే చెరకు రసం దుకాణాలు ఒక ఆశ్రయంలా కనిపిస్తాయి. కేవలం రూ. 20-30లకే లభించే ఈ ప్రకృతి పానీయం తక్షణ శక్తిని ఇస్తుందనడంలో సందేహం లేదు. అయితే మనం సహజమైనదిగా భావించే ఈ జ్యూస్.. అపరిశుభ్రమైన తయారీ పద్ధతుల వల్ల ప్రాణాంతక వ్యాధులకు కేంద్రంగా మారుతోందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. చెరకు రసం సహజ సిద్ధమైనదే అయినప్పటికీ, అందులో చక్కెర శాతం చాలా ఎక్కువ. ముఖ్యంగా చెరకు నుండి పీచును పూర్తిగా తొలగించి కేవలం రసాన్ని మాత్రమే తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరుగుతాయి. ఇది ఇన్సులిన్ నిరోధకతకు దారితీస్తుంది. మధుమేహ రోగులు, ఫ్యాటీ లివర్, అధిక బరువు సమస్య ఉన్నవారు దీనికి దూరంగా ఉండటమే ఉత్తమం.అపరిశుభ్రత.. రోగాల పుట్ట

రోడ్డు పక్కన ఉండే దుకాణాల్లో రసాన్ని తీసే విధానం తరచుగా వ్యాధులకు ఆహ్వానం పలుకుతోంది:

కలుషితమైన ఐస్: జ్యూస్‌ను చల్లబరచడానికి వాడే ఐస్ గడ్డలను ఏ నీటితో తయారు చేస్తున్నారో ఎవరికీ తెలియదు. కలుషిత నీటి వల్ల టైఫాయిడ్, కలరా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది.

యంత్రాల నిర్వహణ: చెరకు రసం తీసే యంత్రాలను సరిగ్గా శుభ్రం చేయకపోతే, అందులో బ్యాక్టీరియా, వైరస్‌లు తిష్ట వేస్తాయి.

లివర్ ఇన్ఫెక్షన్లు: అపరిశుభ్ర వాతావరణంలో తయారైన జ్యూస్ తాగడం వల్ల హెపటైటిస్ ఎ (కామెర్లు) సోకే ప్రమాదం ఎక్కువగా ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

ప్రయోజనాలు లేకపోలేదు.. కానీ

పరిశుభ్రంగా తయారు చేసిన చెరకు రసం వల్ల లాభాలు కూడా ఉన్నాయి..

తక్షణ శక్తి: ఇందులోని సహజ చక్కెరలు శరీరానికి వెంటనే గ్లూకోజ్ అందిస్తాయి.

లివర్ హెల్త్: ఆయుర్వేదం ప్రకారం, కామెర్లు ఉన్నవారికి కాలేయ పనితీరు మెరుగుపరచడంలో ఇది తోడ్పడుతుంది.

డీహైడ్రేషన్: వేసవిలో కోల్పోయిన లవణాలను భర్తీ చేస్తుంది.

సురక్షితంగా తాగాలంటే ఈ జాగ్రత్తలు పాటించండి

ఐస్ వద్దు: వీలైనంత వరకు జ్యూస్‌ను ఐస్ లేకుండానే తాగండి. తద్వారా కలుషిత నీటి ముప్పును తప్పించుకోవచ్చు.

పరిశుభ్రత చూడండి: యంత్రం, చెరకు గడలు మరియు గ్లాసులు శుభ్రంగా ఉన్నాయో లేదో గమనించండి. ఈగలు వాలిన చోట అస్సలు తాగకండి.

కోసిన వెంటనే తాగాలి: చెరకు రసం తీసిన 15 నిమిషాల లోపే తాగేయాలి. నిల్వ ఉంటే అది ఆక్సీకరణం చెంది విషపూరితంగా మారే అవకాశం ఉంది.

అప్పుడప్పుడు మాత్రమే: దీన్ని రోజువారీ అలవాటుగా కాకుండా, అప్పుడప్పుడు మాత్రమే తీసుకుంటే మంచిది.

(గమనిక : ఈ కథనంలో అందించిన సమాచారం కేవలం మీ అవగాహన కోసం మాత్రమే. ఇందులో పేర్కొన్న ఆహార నియమాలు వివిధ అధ్యయనాలు, నిపుణుల అభిప్రాయాల ఆధారంగా ఇవ్వడం జరిగింది. వీటిని పాటించే ముందు వైద్యులను సంప్రదించడం ఉత్తమం.)

## ఉప్పల్ గడ్డ.. హైదరాబాద్ అడ్డా..


ఐపీఎల్ 2026 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్  జైత్రయాత్ర కొనసాగుతోంది. బుధవారం పంజాబ్ కింగ్స్‌తో జరిగిన ఉత్కంఠభరిత పోరులో 33 పరుగుల తేడాతో విజయం సాధించిన ఆరెంజ్ ఆర్మీ, పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకోవడమే కాకుండా ప్రపంచ క్రికెట్‌లోనే ఎవరికీ సాధ్యం కాని ఒక అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకుంది. సొంత మైదానమైన ఉప్పల్ స్టేడియంలో పంజాబ్‌పై వరుసగా విజయం సాధిస్తూ చరిత్ర సృష్టించింది. హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గెలుపుతో ఎస్ఆర్‌హెచ్ ఒక చారిత్రాత్మక రికార్డును నెలకొల్పింది. ఒకే వేదికపై ఒక నిర్దిష్ట జట్టుపై వరుసగా అత్యధిక విజయాలు సాధించిన జట్టుగా నిలిచింది. 2015 నుంచి 2026 వరకు హైదరాబాద్‌లో పంజాబ్ మీద ఎస్ఆర్‌హెచ్ వరుసగా 9 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. ఇంతకుముందు ఈ రికార్డు చెన్నై సూపర్ కింగ్స్  పేరిట ఉండేది. చెన్నైలోని చెపాక్ స్టేడియంలో ఆర్‌సీబీపై వరుసగా 8 సార్లు గెలిచిన సీఎస్‌కే రికార్డును ఇప్పుడు హైదరాబాద్ చెరిపేసింది.

ఒకే జట్టుపై 10 విజయాలు సాధించిన రెండో టీమ్

మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. ఒకే స్టేడియంలో ఒక జట్టుపై 10 లేదా అంతకంటే ఎక్కువ మ్యాచ్‌లు గెలిచిన రెండో జట్టుగా కూడా ఎస్ఆర్‌హెచ్ నిలిచింది. వాంఖడే స్టేడియంలో కోల్‌కతా నైట్ రైడర్స్ మీద ముంబై ఇండియన్స్ 11 సార్లు గెలిచి మొదటి స్థానంలో ఉండగా, హైదరాబాద్ గడ్డపై పంజాబ్‌ను 10 సార్లు ఓడించి ఎస్ఆర్‌హెచ్ రెండో స్థానంలో నిలిచింది. ఈ విజయంతో సన్‌రైజర్స్ ఖాతాలో ఇప్పుడు 14 పాయింట్లు చేరాయి, దీనితో వారు పాయింట్ల పట్టికలో నంబర్ 1 స్థానానికి చేరుకున్నారు.

క్లాసెన్, ఇషాన్ కిషన్ పరుగుల సునామీ

ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ భారీ స్కోరు సాధించింది.



హెన్రిచ్ క్లాసెన్ (69), ఇషాన్ కిషన్ (55) మెరుపు హాఫ్ సెంచరీలతో విరుచుకుపడ్డారు. ఓపెనర్లు ట్రావిస్ హెడ్ (38), అభిషేక్ శర్మ (35) కేవలం 3.3 ఓవర్లలోనే 54 పరుగులు జోడించి అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చారు. దీనితో ఎస్ఆర్‌హెచ్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 235 పరుగుల భారీ స్కోరును బోర్డుపై ఉంచింది. పంజాబ్ బౌలర్లను హైదరాబాద్ బ్యాటర్లు ఊచకోత కోశారు.

కూపర్ కానోలీ ఒంటరి పోరాటం వృథా 236 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన పంజాబ్ కింగ్స్ ఆరంభంలోనే తడబడింది. కేవలం 3.2 ఓవర్లకే 23 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. అయితే పంజాబ్ బ్యాటర్ కూపర్ కానోలీ అద్భుతమైన సెంచరీతో (59 బంతుల్లో 107 నాటౌట్) పోరాటం చేశాడు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:21-119 west ibrahimpatnam,krishna andhrapradesh 521456Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2844. Ph:9849707349 . email:kvp6858@gmail.com.

జర్నలిస్టులు కావలెను

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక
గత 15 సంవత్సరాలుగా పత్రికా
రంగంలో ప్రత్యేక గుర్తింపు
కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన
పత్రికలో పనిచేసేందుకు
ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు
కావలెను.

APTEL/25/A2844

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

క్రిష్ణా సంపుటి : 02 సంచిక : 164 గురువారం 08- 05 - 2026 పేజీలు : 4 వెల. 2

రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో
- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు
కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు
98497 07349

# గ్రామ స్వరాజ్యమే లక్ష్యం..

## త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు: సీఎం చంద్రబాబు

**క్రైం కౌంటర్ న్యూస్ మే 07:** త్వరలో స్థానిక ఎన్నికలు నిర్వహిద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 10 సూత్రాలపై కలెక్టర్ల సదస్సులో సీఎం సమీక్ష నిర్వహించారు. వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. లాజిస్టిక్స్ ఖర్చులు తగ్గించగలిగితే మరింత అభివృద్ధి సాధించగలమని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. రైలు మార్గం ద్వారా ప్రతి కిలోమీటరుకు రూ.1.83 వ్యయం అవుతుంటే రహదారి మార్గంలో జరిగే రవాణాపై రూ.3.40 ఖర్చు చేయాల్సి వస్తోందన్నారు. రవాణా వ్యయం గణనీయంగా తగ్గితేనే ఏపీకి గరిష్టంగా ప్రయోజనం కలుగుతుందని వెల్లడించారుఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో వేగాన్ని పెంచడమే కాకుండా, రాజకీయంగానూ కీలక నిర్ణయాల దిశగా అడుగులు వేస్తున్నారు. అమరావతిలో జరిగిన 7వ జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆయన చేసిన ప్రసంగం రాష్ట్ర భవిష్యత్తుకు ఒక దిశానిర్దేశంలా నిలిచింది. ప్రధానంగా త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించబోతున్నామనే స్పష్టమైన సంకేతాన్ని ఇస్తూ, యంత్రాంగం అందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.

రాష్ట్రంలో క్షేత్రస్థాయి పాలనను బలోపేతం చేసేందుకు త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. "గ్రామ, పట్టణ స్థాయిలో ప్రభుత్వ పనితీరు ప్రజలకు నేరుగా అనుభవంలోకి రావాలి. మౌలిక వసతులు, తాగునీరు, రోడ్లు, పారిశుధ్యం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలి" అని కలెక్టర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. ముఖ్యంగా భూ వివాదాలు, రెవెన్యూ సమస్యలను పెండింగ్‌లో ఉంచవద్దని, స్థానిక ఎన్నికల నాటికి ప్రజల్లో ప్రభుత్వంపై పూర్తి సంతృప్తి ఉండాలని స్పష్టం చేశారు.

ముఖ్యమంత్రి అధికారులకు కొన్ని కీలక ఆదేశాలు జారీ చేశారు. కేవలం



ఆఫీసుల్లో కూర్చుంటే డేటా మాత్రమే తెలుస్తుందని, క్షేత్రస్థాయిలోకి వెళ్తేనే వాస్తవ పరిస్థితులు తెలుస్తాయని, అధికారులు ఎక్కువ సమయం ప్రజల మధ్య గడపాలని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు 100% పరిష్కారం కావాలన్న ముఖ్యమంత్రి ముఖ్యంగా ఆర్థికేతర సమస్యలను ఫైళ్ల పేరుతో సాగదీయవద్దన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో దేశానికే ఒక నమూనాగా నిలవాలని, జిల్లాల మధ్య అభివృద్ధిలో ఆరోగ్యకరమైన పోటీ ఉండాలని ఆకాంక్షించారు. చివరగా, తన కాలేజీ రోజుల్లో రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్ నడిపిన జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ, ఇప్పుడు అదే సంస్థ ఏపీకి రావడం రాష్ట్ర పురోగతికి నిదర్శనమన్నారు. "ప్రజలకు కేవలం మాటలు కాదు, ఫలితాలు కావాలి. 'స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్' అనేది కేవలం నినాదం కాదు, అది క్షేత్రస్థాయిలో కనిపించాలి" అని అధికారులను చంద్రబాబు ఆదేశించారు.



## పిఠాపురం టీడీపీలో కీలక మార్పులు..

## ఇన్‌చార్జ్ బాధ్యతల నుంచి వర్మ తొలగింపు

**క్రైం కౌంటర్ న్యూస్ మే 07:** పిఠాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. పిఠాపురం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ బాధ్యతల్లో ఆ పార్టీ హై కమాండ్ మార్పు చేసింది. ప్రస్తుత ఇన్‌చార్జ్, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వత్సవాయి సత్యనారాయణ వర్మను ఆ బాధ్యతల నుంచి తప్పిస్తూ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. త్వరలో నియోజకవర్గ పార్టీ వ్యవహారాల నిర్వహణ కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తామని తెలిపింది. ఈ కమిటీ నియామకంపై కసరత్తును టీడీపీ హై కమాండ్ ప్రారంభించింది. వీలైనంత త్వరగా కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు అధిష్ఠానం స్పష్టం చేసింది. టీడీపీ ఏ నిర్ణయం తీసుకున్నా సహకరిస్తా: వర్మ

ఈ విషయంపై పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా దానికి తాను కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. పలురకాల సమీకరణాలతో టీడీపీలో మార్పులు జరుగుతుంటాయని చెప్పుకొచ్చారు. ఫైనల్‌గా పార్టీ బాగుండేలా హై కమాండ్ చూడాలని అన్నారు. మంత్రి నారా లోకేశ్ తనతో మాట్లాడిన తర్వాతే పిఠాపురం టీడీపీలో నూతన కమిటీ ఏర్పాటును నిర్ణయించారని తెలిపారు. టీడీపీలో నాయకులే ఇక్కడ నిర్వహణ చేస్తారని.. పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా దానికి తాను పూర్తిగా సహకరిస్తానని వర్మ స్పష్టం చేశారు.

# మూగజీవాల పట్ల ఇంత నిర్లక్ష్యమా?



**క్రైం కౌంటర్ న్యూస్ మే 07:** ఖరీదైన సైబీరియన్ హస్కీ కుక్కలు వీధుల్లో తిరుగుతున్న ఉదంతం కలకలం సృష్టిస్తోంది. విదేశీ జాతికి చెందిన ఈ ఖరీదైన కుక్కలను పెంచలేక నడిరోడ్డుపై వదిలేస్తున్నారు యజమానులు. సంగారెడ్డి జిల్లాలో వెలుగుచూసిన ఈఘటనపై బీడీఎల్ భానూరు పోలీసులు వేగంగా స్పందించారు. నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు.నందిగామ గ్రామ శివారులో సైబీరియన్ హస్కీ కుక్కలను వదిలిపెట్టినట్లు సమాచారం అందడంతో పోలీసులు రంగంలోకి దిగారు. సీసీటీవీ ఫుటేజ్, వాహనాల కదలికలను క్షుణ్ణంగా పరిశీలించిన పోలీసులు, మియాపూర్ కల్వరి టెంపుల్ సమీపంలో నిందితుల వాహనాన్ని గుర్తించారు. ఈ కేసులో ఫతేనగర్‌కు చెందిన సత్యనారాయణ, హనుమాన్‌పేటకు చెందిన సుధీర్ బాబు, కొల్లూరు గ్రామానికి చెందిన సుందర్ సింగ్, రామ్ నరేష్ నగర్‌కు చెందిన ఎస్.ఏ. సత్యనారాయణలను అదుపులోకి తీసుకున్నారు. ఈ నలుగురు కలిసి సైబీరియన్ హస్కీ జాతికి చెందిన కుక్కలను సంగారెడ్డి జిల్లా నందిగామ గ్రామ శివారులో వదిలిపెట్టినట్లు విచారణలో తేలింది.

ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన భానూరు పోలీసులకు సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. విచారణలో నిందితులు పలు కీలక విషయాలను వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. తమ వద్ద ఉన్న స్థలం సరిపోకపోవడం, కుక్కల వయసు పెరగడంతో వాటిని సంరక్షించడం కష్టంగా మారిందని, అందుకే గ్రామ శివారులో వదిలిపెట్టినట్లు అంగీకరించినట్లు చెబుతున్నారు. అయితే జంతువులను ఇలా అనాథలుగా వదిలేయడం చట్టరీత్యా నేరమని పోలీసులు స్పష్టం చేశారు. పెంపుడు జంతువులను బాధ్యతగా చూసుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు. యజమానులు వాటిని రోడ్లపై వదిలేయడం వల్ల ప్రజలకు ఇబ్బందులు తలెత్తడమే కాకుండా, జంతువుల ప్రాణాలకు కూడా ప్రమాదం ఏర్పడుతుందని హెచ్చరిస్తున్నారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా కుక్కలను తరలించడానికి ఉపయోగించిన వాహనాన్ని పోలీసులు మియాపూర్‌లోని కల్వరి టెంపుల్ సమీపంలో గుర్తించారు.

ఈ కేసులో మరో కీలక పరిణామం ఏమిటంటే, ఈ కుక్కల నిర్వహణలో కల్వరి టెంపుల్ పాత్రపై పోలీసులు దృష్టి సారించారు. జంతువులకు సంబంధించిన లైసెన్స్‌లు, అనుమతులు, వాటి సంరక్షణలో నిబంధనలు పాటించారా లేదా అన్న అంశంపై సమగ్ర సమాచారం ఇవ్వాలని సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ జీహెచ్ఎంసీ అధికారులకు లేఖ రాశారు.

ఖరీదైన జంతువులను కేవలం స్టేటస్ సింబల్ లేదా ఫ్యాషన్‌గా కొనుగోలు చేసి, అవి పెద్దయ్యాక వదిలేయడంపై జంతు ప్రేమికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా సైబీరియన్ హస్కీ వంటి మంచు ప్రాంత జాతులకు ప్రత్యేక వాతావరణం, ఖరీదైన ఆహారం అవసరం. ఇవి తెలియకుండా కొనుగోలు చేసి, ఆ తర్వాత భారంగా భావించి అనాథలుగా వదిలేయడం క్రూరత్వమని వారు విమర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే జంతు హింస నిరోధక చట్టం కింద నిందితులపై కఠిన చర్యలు తీసుకోవడానికి పోలీసులు సిద్ధమవుతున్నారు.

## పోలవరం నిర్వాసితులకు భారీ ఊరట

### ఇళ్ల నిర్మాణ వ్యయం రూ.3.57 లక్షలకు పెంపు

### భూమి కొనుగోలుకు రూ.2 లక్షల సాయం

### ఓటీఎస్ కింద ఇక రూ.6.85 లక్షలు చెల్లింపు

### సీఎస్ సాయిప్రసాద్ ఉత్తర్వులు

**క్రైం కౌంటర్ న్యూస్ మే 07:** రాష్ట్ర జీవన రేఖ పోలవరం ప్రాజెక్టు కోసం భూములిచ్చి నిర్వాసితులైన కుటుంబాలకు రాష్ట్రప్రభుత్వం భారీ ఊరట కల్పించింది. సహాయ పునరావాస కాలనీల్లో ఇళ్లను సొంతంగా నిర్మించుకుంటున్నవారికి ఒక్కో గృహానికి ఇంతవరకు రూ.2.85 లక్షలు చెల్లిస్తున్నారు. ఇటీవల ఈ ధరను ఆర్ అండ్ ఆర్ కమిటీ పరిశీలించి నిర్మాణ వ్యయాన్ని రూ.3.57 లక్షలకు పెంచాలని నిర్ణయించింది. ఇందుకు రాష్ట్రమంత్రివర్గం ఆమోదం తెలుపడంతో ఈ మొత్తాన్ని సొంతంగా ఇల్లు కట్టుకుంటున్న నిర్వాసితులకు చెల్లించాలని ఆదేశిస్తూ జలవనరుల శాఖ బాధ్యతలు కూడా చూస్తున్న సీఎస్ సాయిప్రసాద్ బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. అదేవిధంగా ఇప్పుడు వారికి భూమి కొనుగోలుకు రూ.లక్ష చెల్లిస్తున్నారు. ఈ మొత్తాన్ని కూడా రెట్టింపు చేస్తూ రెండు లక్షలు ఇవ్వాలని సీఎస్ తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రస్తుతం నిర్వాసిత కుటుంబాలకు వన్‌టైమ్ సెటిల్‌మెంట్ (ఓటీఎస్) కింద రూ.3.85 లక్షలు చెల్లిస్తున్నారు. ఈ మొత్తం చాలదని.. ప్రాజెక్టు నిర్మాణం కోసం తమ భూములు త్యాగం చేసినవారికి మరింత సహకారం ఇవ్వాలని సీఎం చంద్రబాబు భావించారు. ఈ నేపథ్యంలో ఓటీఎస్ కింద చెల్లింపును రూ.6.85 లక్షలకు పెంచేందుకు గత క్యాబినెట్ సమావేశం ఆమోదముద్ర వేసింది. ఇప్పుడు సీఎస్ ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. దశాబ్దాలుగా నివసిస్తున్న ప్రాంతాన్ని ప్రాజెక్టు కోసం ఇచ్చిన నిర్వాసితులు సంతోషంగా సురక్షిత ప్రాంతానికి తరలివెళ్లాలని ప్రభుత్వం భావిస్తోందని పోలవరం సహాయ, పునరావాస కమిషనర్ ప్రశాంతి 'ఆంధ్రజ్యోతి'తో అన్నారు. పునరావాస కార్యక్రమాలకు మరో రూ.300 కోట్లు వ్యయం చేయనున్నట్లు తెలిపారు.



## మద్యం కుంభకోణం కేసులో ఈశ్వర్ కిరణ్ కుమార్ రెడ్డికి హైకోర్టు షాక్

**క్రైం కౌంటర్ న్యూస్ మే 07:** జగన్ పాలనలో జరిగిన మూడున్నర వేల కోట్ల మద్యం కుంభకోణంలో ఏ9 నిందితుడుగా ఉన్న ఈశ్వర్ కిరణ్ కుమార్ రెడ్డికి హైకోర్టు షాక్ ఇచ్చింది. ముందస్తు బెయిల్ కోసం దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. మద్యం రవాణా కేసు దర్యాప్తుకు సహకరించాలని పిటిషనర్‌ను ఆదేశించింది.మద్యం రవాణా టెండర్లలో అక్రమాలు జరిగాయని సీఐడీ నమోదు చేసిన కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని ఈశ్వర్ కిరణ్ కుమార్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది శ్రీరాం వాదనలు వినిపించారు. వ్యాపార అవసరాల నిమిత్తం ఆయన విదేశాల్లో ఉన్నారని, దర్యాప్తునకు పూర్తిగా సహకరించేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. అలాగే అరెస్టు నుంచి రక్షణ కల్పించాలని కోర్టును అభ్యర్థించారు. అయితే ప్రభుత్వం తరపున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది ఆదినారాయణ రావు, కేసు నమోదు అయిన తర్వాతే నిందితుడు విదేశాలకు వెళ్లినట్లు, ప్రస్తుతం దుబాయ్‌లో ఉన్నాడని సమాచారం ఉందని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. అలాగే ఈ కేసులో ఇతర నిందితులకు కూడా విదేశాల్లో ఆశ్రయం లభిస్తున్నట్లు ఆరోపించారు. మరోవైపు, ఈ కేసులో అతడిని 'ప్రకటిత నేరస్థుడు'గా ప్రకటించాలన్న పిటిషన్ ట్రయల్ కోర్టులో పెండింగ్‌లో ఉన్నట్లు ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఇరువర్గాల వాదనలు




విన్న హైకోర్టు, ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. అదే సమయంలో ఈశ్వర్ కిరణ్ కుమార్ రెడ్డిని ట్రయల్ కోర్టులో లొంగిపోవాలని ఆదేశాలు జారీ చేసింది.

# మండుటెండల్లో ప్రజలకు చల్లని ఉపశమనం

## -ఎన్టీఆర్ జిల్లాలో కేడీసీసీ బ్యాంక్ ఆధ్వర్యంలో ఘనంగా చలివేంద్రాలు

## ప్రారంభించిన బ్యాంక్ చైర్‌పర్సన్ నెట్టెం రఘురామ్




**ఎన్టీఆర్ జిల్లా,నందిగామ,మే 07(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** వేసవి ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (కేడీసీసీ బ్యాంక్) ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లాలో పలుచోట్ల చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. బ్యాంక్ చైర్‌పర్సన్ నెట్టెం రఘురామ్ పిలుపు మేరకు ఈ సేవా కార్యక్రమం నిర్వహించబడింది.

సొసైటీ చైర్‌పర్సన్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకుల ఆధ్వర్యంలో జీఎం రంగబాబు పర్యవేక్షణలో స్థానిక బ్రాంచ్ చీఫ్ మేనేజర్లు, సిబ్బంది సమన్వయంతో కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది.నందిగామ నియోజకవర్గంలోని చందర్లపాడు, కంచికచర్ల, పెద్దాపురం ప్రాంతాలతో పాటు మైలవరం టౌన్, తిరువూరు, విసన్నపేట ప్రాంతాల్లో చలివేంద్ర స్టాల్స్ ఏర్పాటు చేసి ప్రజలకు చల్లని మజ్జిగ, తాగునీరు అందించారు.ప్రజల దాహార్తిని తీర్చేందుకు కేడీసీసీ బ్యాంక్ చేపట్టిన ఈ సామాజిక సేవా కార్యక్రమాన్ని స్థానికులు అభినందించారు. మండుటెండల్లో ప్రజలకు అండగా నిలుస్తూ మానవతా దృక్పథంతో బ్యాంక్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పలువురు కొనియాడారు.ప్రజాసేవే లక్ష్యంగా భవిష్యత్తులో కూడా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని కేడీసీసీ బ్యాంక్ అధికారులు తెలిపారు.

# రైతులపై కూటమిది కపట ప్రేమ.?

## రైతుల పంటలను వెంటనే కొనుగోలు చేయాలి

## -మైలవరం మార్కెట్ యార్డులో వైఎస్సార్సీపీ ధర్నా





**ఎన్టీఆర్ జిల్లా,మైలవరం,మే 07(స్టేట్ బ్యూరో సల్మాన్):**వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద రైతుల నుంచి వరి, మొక్కజొన్నతో పాటు ఇతర పంటలను వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి జోగి రమేష్ రైతులతో కలిసి గురువారం నాడు ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగి రమేష్ మీడియాతో మాట్లాడుతూ, పంటలను విక్రయించేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్ యార్డులకు పంటలు తీసుకొచ్చినా సంచులు, రవాణా సదుపాయాలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వరి, మొక్కజొన్న, మామిడి, పొగాకు పంటలకు కనీస మద్దతు ధర లేకపోవడంతో రైతులు నష్టపోతున్నారని పేర్కొన్నారు.రైతుల నుంచి పంటల కొనుగోలుపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై ప్రభుత్వం స్పందించడం లేదని కూటమి ప్రభుత్వం రైతులపై కపట ప్రేమ చూపిస్తుందని తీవ్ర స్థాయి లో విమర్శించారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో రైతులకు ఏ పంట వేయాలో సూచించి, పంటలను నేరుగా పొలాల నుంచే కొనుగోలు చేశామని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం మిల్లర్ల దయాదాక్షిణ్యాలపై రైతులను వదిలేసిందని ఆరోపించారు. రైతుల హక్కుల కోసం వైఎస్సార్సీపీ ఎప్పటికీ పోరాటం కొనసాగిస్తుందని జోగి రమేష్ స్పష్టం చేశారు.

# పన్నుల 'రిబేట్'తో పెరిగిన వసూళ్లు

## తొలినెలలోనే మున్సిపల్స్‌లో 35 శాతం

## ఏప్రిల్ 30 నాటికి 948.15 కోట్లు వసూలు

## స్పందించిన పట్టణ ప్రాంత ప్రజలు



**క్రైం కౌంటర్ న్యూస్ మే 07:** రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థలు ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి పన్ను వసూళ్లలో తొలి నెలలోనే మంచి ప్రగతి సాధించాయి. ఏప్రిల్ 30 నాటికి రూ.2683 కోట్లకు గాను రూ.948.15 కోట్లు వసూలు చేసి 35 శాతం లక్ష్యాన్ని పూర్తి చేశాయి. బకాయిలు, జరిమానాలు కలిపి మొత్తం వసూళ్లు రూ.1010 కోట్లకు చేరాయి. ఏప్రిల్ 30లోపు ఆస్తి పన్ను చెల్లించిన వారికి 5 శాతం రిబేట్ ప్రకటించడంతో పట్టణ ప్రజలు స్పందించారు. సరిగ్గా ఏడాది క్రితం ఈ సమయానికి రూ.771 కోట్లు వసూలైంది. దీంతో పోలిస్తే ఈ సారి రూ.176 కోట్ల పెరుగుదలతో 22.91 వృద్ధి నమోదైంది. మొత్తం వసూళ్లలోనూ 24.16 శాతం వృద్ధి కనిపించింది. జీఐఎస్ మ్యాపింగ్, డ్రోన్ సర్వేలు, డిజిటల్ డ్యాష్‌బోర్డులు, మొబైల్ యాప్‌లు పన్నుల వసూళ్ల పెరుగుదలకు ప్రధాన కారణమని అధికారులు వెల్లడించారు. 2025-26లో రూ.2556 కోట్లుగా ఉన్న డిమాండ్ 2026-27లో రూ.2683 కోట్లకు పెరగడం ద్వారా పన్ను పరిధి విస్తరించినట్లు తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్లలో కాకినాడ 43.28 శాతం, మంగళగిరి-తాడేపల్లి 41.21, గుంటూరు 40.79, రాజమండ్రి 40.41, కర్నూలు 39.59, విజయవాడ 39.21, విశాఖపట్నం 33.25 శాతం వసూళ్లతో ముందంజలో నిలిచాయి. పట్టణ స్థానికసంస్థల్లో అద్దంకి 51.56 శాతం వసూళ్లతో మొదటి స్థానంలో నిలిచింది. ఆత్మకూరు, ఉయ్యూరు, చీరాల, పిడుగురాళ్ల, తాడిగడప, గిద్దలూరు పట్టణాలు 40 శాతానికి పైగా వసూళ్లు సాధించాయి. డిజిటల్ చెల్లింపులకు ప్రోత్సాహంపురమిత్ర, మనమిత్ర యాప్‌లు, ఆన్‌లైన్ గేట్‌వేలు, యూఎల్‌బీ కౌంటర్ల ద్వారా చెల్లింపులను సులభతరం చేశారు. ఏప్రిల్ 30 వరకు 5 శాతం రాయితీ ఇవ్వడం వల్ల ముందస్తు చెల్లింపులు పెరిగాయి. పట్టణ ఆస్తుల ఆటోమ్యుటేషన్ ద్వారా 13,938 దరఖాస్తులు అందగా, రూ.12.70 కోట్ల ఫీజు వసూలైంది. 12,043 మ్యుటేషన్లు పూర్తయ్యాయి. కొత్తగా గుర్తించిన వేలాది ఆస్తులను పన్నుల పరిధిలోకి అధికారులు తీసుకొచ్చారు. ప్రభుత్వ సంస్థలు, పబ్లిక్ సెక్టార్ యూనిట్ల బకాయిల వసూళ్లపై దృష్టి సారించాలని ఆదేశించారు. ఖాళీ స్థలాల పన్ను బకాయిదారులకు నోటీసులు జారీ చేయాలని సూచించారు. భవిష్యత్తులో పట్టణ ఆస్తుల డేటా భద్రత, పారదర్శకత కోసం బ్లాక్ చైన్ టెక్నాలజీ వినియోగాన్ని పరిశీలిస్తున్నట్లు అధికారులు తెలిపారు.



# రాహుల్ గాంధీకి హైకోర్టులో షాక్?

**క్రైం కౌంటర్ న్యూస్ మే 07:** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి సంబంధించిన ఒక కీలక పిటిషన్‌పై అలహాబాద్ హైకోర్టు ధర్మాసనం సంచలన ఆదేశాలు జారీ చేసింది. ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణలపై దాఖలైన ఈ పిటిషన్‌ను విచారించిన కోర్టు, ఈ కేసుకు సంబంధించిన 'పేపర్ బుక్' (పిటిషన్ రికార్డులను) సీల్ చేసి భద్రపరచాలని స్పష్టం చేసింది.జస్టిస్ రాజేష్ సింగ్ చౌహాన్, జస్టిస్ జాఫర్ అహ్మద్‌లతో కూడిన డివిజన్ బెంచ్ ఈ ఉత్తర్వులను ఇచ్చింది. పిటిషన్‌లోని సున్నితత్వాన్ని పరిగణనలోకి తీసుకుని, ఆ రికార్డులను సీనియర్ రిజిస్ట్రార్ సురక్షిత సంరక్షణలో ఉంచాలని ఆదేశించింది. తదుపరి విచారణ సమయంలో ధర్మాసనం కార్యదర్శి సమక్షంలోనే వీటిని అన్‌సీల్ చేయాలని కోర్టు పేర్కొంది. రికార్డుల భద్రత విషయంలో ఎటువంటి రాజీ పడకూడదని న్యాయమూర్తులు స్పష్టం చేశారు.

కర్ణాటకకు చెందిన బీజేపీ కార్యకర్త ఎస్. విఘ్నేష్ శిశిర్ ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. రాహుల్ గాంధీ తోపాటు ఆయన కుటుంబ సభ్యులు తమకు తెలిసిన ఆదాయ వనరుల కంటే అత్యధికంగా ఆస్తులు కలిగి ఉన్నారని పిటిషన్‌లో ఆరోపించారు. ఈ వ్యవహారంపై కేంద్ర దర్యాప్తు సంస్థ చేత సమగ్ర విచారణ జరిపించాలని, అలాగే ఒక సాధారణ కేసు నమోదు చేయాలని ఆయన కోరారు. ఈ కేసులో సీబీఐతో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ , ఆదాయపు పన్ను శాఖ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ, సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్ లను కూడా ప్రతివాదులుగా చేర్చారు. ఈ కేసులో ప్రాథమిక వాదనలను విన్న అలహాబాద్ హైకోర్టు ధర్మాసనం, తదుపరి విచారణను మే 12వ తేదీన మధ్యాహ్నం 2:15 గంటలకు షెడ్యూల్ చేసింది. పిటిషనర్ అభ్యర్థన మేరకు కోర్టు రికార్డులను భద్రపరచాలని తీసుకున్న నిర్ణయం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

ప్రస్తుతం లోక్‌సభలో ప్రతిపక్ష నేత హోదాలో ఉన్న రాహుల్ గాంధీపై వచ్చిన ఈ ఆస్తుల ఆరోపణల పిటిషన్ ప్రాధాన్యత సంతరించుకుంది. అత్యున్నత దర్యాప్తు సంస్థలను ఇందులో భాగస్వాములను చేయాలని కోరడం, కోర్టు రికార్డులను సీల్ చేయాలని ఆదేశించడం వంటి పరిణామాలు మే 12న జరగబోయే విచారణపై ఉత్కంఠను పెంచుతున్నాయి.

# మాటే మంత్రము...మానసిక కుంగుబాటుకు టెలీ మానస్ మందు

## మూడున్నరేళ్లలో 67 వేల ఫోన్ కాల్స్

## పరీక్షల వేళ తీవ్ర ఒత్తిళ్లలో విద్యార్థులు

## ఆత్మహత్యల నివారణకు దోహదం చేస్తున్న కేంద్రాలు

**క్రైం కౌంటర్ న్యూస్ మే 07:** మానసిక ఒత్తిడి, కుంగుబాటు, ఆందోళనతో ఉన్న వారు టెలీ మానస్ కేంద్రాల ద్వారా స్వాంతన పొందుతున్నారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల ఈ కేంద్రాల ద్వారా నెలకు సుమారు 3000 మంది సలహాలు, సూచనలు పొందుతున్నారు. మానసిక కుంగుబాటు, తీవ్ర భావోద్వేగాల నుంచి బయటపడడానికి... ముఖ్యంగా ఆత్మహత్యా ప్రయత్నాలను విరమించుకోవడానికీ ఈ కేంద్రాలు దోహదపడుతున్నాయి. 14416 ఉచిత హెల్ప్ లైన్ ద్వారా 365 రోజులు, 24 గంటలూ సలహాలు, సూచనలు ఇచ్చేందుకు కౌన్సెలర్ల అందుబాటులో ఉంటున్నారు. ముఖ్యంగా పరీక్షల సమయంలో విద్యార్థుల నుంచి వచ్చే కాల్స్‌పై కౌన్సెలర్లు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఆందోళనతో ఫోను చేసే వారికి ధైర్యం చెబుతూ మార్పు తెస్తున్నారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా నడుస్తున్న ఈ టెలీ మానస్ కేంద్రాలకు ఇప్పటి వరకూ 67,573 కాల్స్ వచ్చాయి. అక్టోబరు 2022 నుంచి జూన్ 2024 మధ్య 31 వేల కాల్స్ వస్తే... జూలై 2024 నుంచి 2026 ఏప్రిల్ వరకూ 36 వేల కాల్స్ వచ్చాయి. హెల్ప్ లైన్‌కు అత్యధికంగా విశాఖ, కర్నూలు, గుంటూరు, నంద్యాల, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల నుంచి కాల్స్ వచ్చాయి. అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, బాపట్ల, పల్నాడు జిల్లాల నుంచి కాల్స్ తక్కువగా వస్తున్నాయి. విజయవాడలోని బోధనాసుపత్రిలో, విశాఖలోని మానసిక చికిత్సాలయంలో ఉన్న టెలీ మానస్ కేంద్రాల పనితీరు, ఇతర అంశాలపై కొద్ది రోజుల క్రితం మంత్రి సత్యకుమార్ సమీక్షించారు. ఈ సందర్భంగా వాటి పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు. '365 రోజులు, 24 గంటలూ అందుబాటులో ఉండే సిబ్బంది ద్వారా వేలాది మంది విలువైన సలహాలు, సూచనలు పొందారు. ఫోన్ చేసిన వారిలో అవసరమైన వారికి వైద్యులను సంప్రదించాలని కూడా సూచిస్తున్నారు' అని మంత్రి తెలిపారు.



## మమతా బెనర్జీ సర్కార్‌ను బర్తరఫ్ చేసిన గవర్నర్.. నెక్స్ట్ సీఎం ఎవరు..?



**క్రైం కౌంటర్ న్యూస్ మే 07:** గవర్నర్ రవి బెంగాల్‌లో మమతా బెనర్జీ సర్కార్‌ను బర్తరఫ్ చేశారు. సీఎం పదవికి రాజీనామా చేయడానికి మమత బెనర్జీ ఒప్పుకోకపోవడంతో గవర్నర్ గురువారం ఈ నిర్ణయం తీసుకున్నారు. మమతా రాజీనామా చేయకపోవడంతో గడువు ముగిసిన వెంటనే బెంగాల్ అసెంబ్లీని రద్దు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో తామే గెలిచామని, రాజీనామా చేసే ప్రసక్తే లేదన్నారు మమత. ఎల్లుండి బెంగాల్‌లో తొలి బీజేపీ సర్కార్ కొలువు తీరుతుంది. ఉదయం 10 గంటలకు బ్రిగేడ్ గ్రౌండ్స్‌లో కొత్త సీఎం ప్రమాణం చేస్తారు. శుక్రవారం జరిగే బీజేపీ శాసనసభా పక్ష సమావేశంలో సీఎంను ఎన్నుకుంటారు. అమిత్‌షా సమక్షంలో సీఎం ఎంపిక జరుగుతుంది.

బెంగాల్ సీఎం ఎవరన్న విషయంపై సస్పెన్స్ కొనసాగుతోంది. అయితే సీఎం రేసులో సువేందు అధికారి ముందంజలో ఉన్నారు. భవానీపూర్‌లో మమతా బెనర్జీని ఓడించారు సువేందు అధికారి.. ప్రమాణస్వీకార కార్యక్రమానికి ప్రధాని మోదీ, అమిత్‌షాతో పాటు కేంద్రమంత్రులు హాజరవుతారు. 5000 మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు చేశారు. బెంగాల్ సీఎం పదవి బెంగాలీకే దక్కుతుందని అమిత్‌షా స్పష్టం చేశారు. బెంగాలీ మీడియం చదువుకున్న వాళ్లనే సీఎం చేస్తామని స్పష్టంచేశారు. అయితే, ఈ అర్హతలు సువేందు అధికారికే మాత్రమే ఉన్నాయంటూ పేర్కొంటున్నారు.

## అతుకుల్లేని జెండా రూపశిల్పి సత్యనారాయణకు లోకేశ్ అభినందన



**క్రైం కౌంటర్ న్యూస్ మే 07:** అశోక చక్రంతోసహా ఎటువంటి అతుకులు లేని జాతీయ జెండాను తయారు చేసిన నేతన్నను పలు అంతర్జాతీయ రికార్డులు వరించాయి. ఎంతో ఘనతను సాధించిన పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట వేమవరానికి చెందిన చేనేత కళాకారుడు రుద్రాక్షల రామలింగ సత్యనారాయణను మంత్రి లోకేశ్ అభినందించారు. బుధవారం సాయంత్రం ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో లోకేశ్‌ను, సత్యనారాయణ కలిశారు. 'తొలుత రాష్ట్ర ప్రభుత్వం ఎగురవేసే 6గీ12 సైజు జెండాను, తర్వాత ఎర్రకోటపై ఎగురవేసే 8గీ12 జాతీయ జెండాను తయారు చేశా. ఆంధ్రకు గుర్తింపు రావాలన్న ఆకాంక్షతోనే దేశంలోనే అత్యంత అరుదైన ఏకవస్త్ర చేనేత జాతీయ జెండాను రూపొందించా' అని సత్యనారాయణ అన్నారు. తన మనసుకు దగ్గరైన చేనేతతో అతుకులు లేని జాతీయ జెండా తయారు చేసిన సత్యనారాయణ కృషిని లోకేశ్ అభినందించారు.

## బాలికలు విద్యపై దృష్టి సారించాలి



**క్రైం కౌంటర్ న్యూస్ మే 07:** బాలికలు విద్యపై దృష్టి సారించాలని డీఆర్‌డీవో దత్తారాం అన్నారు. వాంకిడి మండలం కమాన గ్రానమంలో గురువారం కిశోర బాలికలకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు సమాజానికి అనర్థాలను కలిగిస్తాయన్నారు. చిన్న వయస్సులోనే వివాహాలు చేసుకోవడం వల్ల వారి విద్య, ఆరోగ్యం, భవిష్యత్ దెబ్బతింటుందని పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో బాలికలు చదువుపై ఎక్కువ దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. సైబర్ నేరాలు రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, అపరిచితుల మాటలను నమ్మవద్దన్నారు. బాలికల రక్షణ, విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న బేటి బచావో బేటి పడావో కార్యక్రమాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఎంలు రామకృష్ణ, ధనరాజ్, యాదగిరి, మహిళా సాధికారత అధికారులు శారద, రాణి, రేణుక, సీసీలు భీంరావు, రమేష్, ఆనందరావు, కిశోర బాలికలు పాల్గొన్నారు. మండలంలోని రాజంపేటలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్నేహా సమ్మర్ క్యాంపుల నిర్వహణలో భాగంగా యుక్త వయస్సు బాలికలకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఆర్‌డీవో దత్తారాం బాల్య వివాహాల నిరోధం, శారీరక దారుడ్యం, ఆటలు, సెబర్ భద్రత, తదితర విషయాల పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీసీఎం యాదగిరి, ఏపీఎం ధనరాజ్, సీసీలు శంకర్, హనుమంతరావు, శ్రీదేవి, అర్చన, శారద, రాణి తదితరులు పాల్గొన్నారు.

## రెండేళ్లలో 80 శాతం ఏసీ ఉత్పత్తులు ఇక్కడి నుంచే: లోకేశ్

**క్రైం కౌంటర్ న్యూస్ మే 07:** 'ఇండియాస్ కూల్ క్యాపిటల్‌గా ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. తొమ్మిది ప్రముఖ ఏసీ తయారీ సంస్థలతో వచ్చే ఏడాదికి దేశంలోనే ఏసీల ఉత్పత్తిలో 60 శాతం రాష్ట్రం నుంచే జరుగుతుంది. 2028 నాటికి ఇది 80 శాతానికి చేరుతుంది. ఇది వృద్ధి మాత్రమే కాదు.. గ్లోబల్ పోటీ సామర్థ్యం. మనందరం కలిస్తే ఇది వంద శాతానికి చేరుతుంది' అని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేశ్ అన్నారు. తిరుపతి జిల్లా శ్రీసిటీ పారిశ్రామికవాడలో బుధవారం అమెరికాకు చెందిన ఎయిర్ కండిషనర్ తయారీ దిగ్గజ సంస్థ 'క్యారియర్' ఏసీ తయారీ యూనిట్‌కు ఆ సంస్థ చైర్మన్, సీఈవో డేవిడ్ ఎల్.గిట్లిన్‌తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడారు. క్యారియర్.. ప్రపంచంలోనే కూలింగ్ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన సంస్థగా పేర్కొన్నారు. ఆధునిక ఎయిర్ కండిషనింగ్‌ను ఆవిష్కరించడం నుంచి 50 బిలియన్ డాలర్లకు పైగా విలువ కలిగిన గ్లోబల్ శక్తిగా ఎదగడం వరకు ఈ సంస్థ ఎప్పుడూ ఆవిష్కరణల్లో ముందువరుసలో నిలిచిందన్నారు. రాష్ట్రంలో రూ.వెయ్యి కోట్ల పెట్టుబడి పెట్టడంతో పాటు 3 వేల ఉద్యోగాలు కల్పించనుందని తెలిపారు. క్యారియర్ రావడం.. మన రాష్ట్రం, మన ఎకోసిస్టమ్, మన ముఖ్యమంత్రి విజన్ పట్ల దానికి ఉన్న నమ్మకానికి నిదర్శనమన్నారు. క్యారియర్‌తో తమకు ఎమోషనల్ కనెక్షన్ ఉందని చెప్పారు. 'మా ఫస్ట్ ఏసీ.. క్యారియర్ కంపెనీదే. చంద్రబాబు తన గదిలో 17 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రతను ఇష్టపడతారు' అని అన్నారు. లోకేశ్ ఇంకా ఏం చెప్పారంటే..డేటా సెంటర్లలో ప్రపంచవ్యాప్త పోటీ

రాష్ట్రంలో డేటా సెంటర్ల ఏర్పాటు ప్రారంభం మాత్రమే.. డేటా సెంటర్ పరికరాల తయారీలో అగ్రగామిగా నిలవాల్సిన అవసరం ఉంది. ఈ డేటా సెంటర్ల నిర్మాణం, పవర్ ఏఐలో ప్రపంచవ్యాప్తంగా పెద్ద పోటీ నడుస్తోంది. ఏపీ ఇప్పటికే ముందంజలో ఉంది. అయితే మనం డేటా సెంటర్లకు ఆతిథ్యం ఇవ్వడం మాత్రమే కాకుండా వాటిని నడిపించే వ్యవస్థలను కూడా నిర్మించాలి. ప్రతి డేటా సెంటర్‌కు అడ్వాన్స్‌డ్ కూలింగ్ సిస్టమ్స్ హై-ఎఫిషియన్సీ చిల్లర్స్, పవర్ ఎలక్ట్రానిక్స్, కంట్రోల్ సిస్టమ్స్, ప్రెసిషన్ మాన్యుఫాక్చరింగ్ అవసరం. మనం ఈ పరికరాల తయారీతో పాటు కీలక సరఫరాదారులుగా మారితే.. అది దేశానికి గొప్ప వ్యూహాత్మక ప్రయోజనంగా మారుతుంది. విశాఖలో ఏఐ డేటా సెంటర్ల నుంచి.. రాష్ట్రవ్యాప్తంగా తయారీ కేంద్రాల వరకు తొలి పూర్తిస్థాయి ఎకోసిస్టమ్ నిర్మించడమే మా లక్ష్యం. ఈ ఎకోసిస్టమ్‌లో డేటా సెంటర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, పునరుత్పాదక ఇంధనం, కూలింగ్, థర్మల్ మేనేజ్‌మెంట్, కాంపోనెంట్ మాన్యుఫాక్చరింగ్, స్కిల్డ్ వర్క్ ఫోర్స్ ఉంటాయి. ఎకోసిస్టమ్‌లో భాగంగానే క్యారియర్ ఏపీని ఎంచుకుంది. మా రాష్ట్రాన్ని ఎంచుకున్నందుకు ధన్యవాదాలు. ఇది ప్రారంభం మాత్రమే. ఈ సంస్థ ఇక్కడ రీసెర్చ్ అండ్ డెవల్‌పమెంట్ సెంటర్‌ను కూడా ఏర్పాటుచేయాలని కోరుకుంటున్నాను. క్యారియర్ ప్లాంట్ ద్వారా భారతదేశ హీటింగ్, వెంటిలేషన్-ఎయిర్‌కండిషనింగ్ (హెచ్‌వీఏసీ) తయారీ బలపడుతుంది. దిగుమతులపై ఆధారపడడం తగ్గుతుంది. బలమైన స్థానిక సప్లయ్ చైన్ ఏర్పడుతుంది. తదుపరితరం డేటా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు బలం చేకూరుతుంది.

స్వర్ణాంధ్ర-2040లో భాగస్వాములం: క్యారియర్

శ్రీసిటీలో తమ సంస్థకు ఇది చరిత్రాత్మక ఘట్టమని క్యారియర్ ఇండియా ఎండీ సుందరేశన్ నారాయణ్ చెప్పారు. క్యారియర్ బ్రాండ్‌ను తదుపరిస్థాయికి తీసుకెళ్తామని.. 40 ఏళ్లుగా ఇండియాలో తమ సంస్థ ఉందని.. మరో 40 ఏళ్లు




నడిచేందుకు క్యారియర్స్‌కు సంబంధించిన అన్నిరకాల ఉత్పత్తులను ఇక్కడ తయారు చేయబోతున్నామని తెలిపారు. దేశ భవిష్యత్‌కు ఏపీ కీలకంగా మారనుందన్నారు. చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం బిజినెస్ ఫ్రెండ్లీగా ఉందని, స్వర్ణాంధ్ర-2040లో క్యారియర్ కూడా భాగస్వామి కానుందని చెప్పారు. సీఈవో డేవిడ్ గెట్లిన్ మాట్లాడుతూ.. తమ సంస్థ యూనిట్ ఏర్పాటుకు ప్రభుత్వ సహకారం మరువలేనిదన్నారు. ఇండియాలో ఉన్నంతగా క్యారియర్ వృద్ధి మరే దేశంలోనూ లేదని తెలిపారు. సంస్థ ప్రతినిధులు లోకేశ్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో క్యారియర్ ప్రతినిధులు మైకేల్ ఎల్.గియర్జెస్, మైక్ డుయిజర్, నాదియా విల్లెనెవ్, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, శ్రీసిటీ ఎండీ రవీంద్ర సన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీసిటీ ఉత్పాదక హబ్..

శ్రీసిటీ ఇండస్ట్రియల్ పార్క్ మాత్రమే కాదు.. గ్లోబల్ మాన్యుఫాక్చరింగ్ హబ్. ఇది 8500 ఎకరాల్లో విస్తరించి ఉంది. 31 దేశాల నుంచి 250కి పైగా కంపెనీలు శ్రీసిటీలో ఉన్నాయి. ఇక్కడి నుంచి 6 బిలియన్ డాలర్లకు పైగా విలువైన ఎగుమతులు జరుగుతున్నాయి. 70 వేల మందికి పైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందారు. వీరిలో సగం మంది మహిళలే. ఆటోమొబైల్స్ నుంచి ఎలక్ష?ట్రానిక్స్‌వరకు.. ఫుడ్ ప్రాసెసింగ్ నుంచి ప్రిసిషన్ ఇంజనీరింగ్ వరకు శ్రీసిటీ మేకిన్ ఇండియా, మేడిన్ ఆంధ్రప్రదేశ్‌కు ఉత్తమ నమూనాగా నిలుస్తోంది. ఈ రోజు మరో గొప్ప ఘనతను ఖాతాలో వేసుకుంది.

అందరూ ఏపీవైపే.. అందరూ ఏపీనే ఎందుకు ఎంచుకుంటున్నారని అడుగుతున్నారు. ఇందుకు మూడు కారణాలున్నాయి. మొదటిది.. అద్భుతమైన ట్రాక్ రికార్డ్, అనుభవం ఉన్న ముఖ్యమంత్రి, కసితో పనిచేసే యూత్ టీమ్. రెండోది.. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్. ఒక్క జూమ్ కాల్‌తోనే ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ వచ్చింది. మూడో కారణం.. రాష్ట్రంలో ఉన్న డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు. భూకేటాయింపుల నుంచి అనుమతుల వరకు మీతో కలిసి ఉంటాం. ఒక్కసారి మాతో చేతులు కలిపిన తర్వాత అది మీ ప్రాజెక్టు కాదు.. మన ప్రాజెక్టు. ఏ అవసరం వచ్చినా వాట్సాప్ మెసేజ్ దూరంలో అందుబాటులో ఉంటాం. క్లస్టర్ విధానంలో ముందుకు వెళ్తున్నాం. విశాఖ గ్లోబల్ ఏఐ హబ్‌గా రూపుదిద్దుకుంటుంది. ఉమ్మడి ఏపీలో చంద్రబాబు విజన్-2020ని అందరూ విమర్శించారు. ఆయన్ను సరిగా అర్థం చేసుకోలేదు. ఆయన దార్శనిక నేత. 2047 నాటికి ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ఆయన లక్ష్యం. దీనిని కచ్చితంగా సాధిస్తాం.

## 15 నుంచే సాగు నీరు విడుదల

రైతులకు వేగంగా విత్తన పంపిణీ

సేంద్రియ సాగులోకి మరిన్ని పంటలు

మదనపల్లెలో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్

వ్యవసాయ, ఉద్యాన పంటల కొనుగోళ్లపై సమీక్షలో సీఎం చంద్రబాబు



**క్రైం కౌంటర్ న్యూస్ మే 07:** ఈ ఏడాది మే 15 నుంచే రైతులకు సాగు నీరు విడుదల చేయనున్న నేపథ్యంలో.. రైతులకు వేగంగా విత్తనాలు పంపిణీ చేయాలని సీఎం చంద్రబాబు వ్యవసాయ శాఖకు స్పష్టం చేశారు. విత్తన సరఫరా కోసం రూ.200 కోట్లు కేటాయించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో వ్యవసాయ, ఉద్యాన, మార్కెటింగ్ శాఖల అధికారులతో బుధవారం సీఎం సమీక్ష జరిపారు. ధాన్యం, అరటి, పొగాకు, ఆయిల్‌పామ్ తదితర పంటల కొనుగోళ్లపై ఆరా తీశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ 'మదనపల్లెలో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటు కానున్నది. రైతులకు నాణ్యమైన పంట దిగుబడులు వచ్చేందుకు వ్యవసాయ, ఉద్యాన శాఖలు చర్యలు తీసుకోవాలి. మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా పంటలకు ధరలు దక్కేలా చూడాలి. ట్రేసబిలిటీ, సర్టిఫికేషన్ ద్వారా పంట ఉత్పత్తులకు మెరుగైన ధర లభించే అవకాశం ఉంటుంది. మరిన్ని పంటలను ప్రకృతి సేద్య విధానంలో సాగు చేసేలా ప్రోత్సహిస్తే.. రైతులకు ప్రయోజనం కలుగుతుంది. సేంద్రియ సాగుకు కంపోస్టు ఎరువు సరఫరా అయ్యేలా చూడాలి. ఈ ఏడాది 42.06లక్షల టన్నుల మొక్కజొన్న ఉత్పత్తి వచ్చే అవకాశం ఉన్నందున మొక్కజొన్న సహా, ఇతర పంటల ద్వారా ఇథనాల్ తయారీకి ఉన్న అవకాశాలను అధ్యయనం చేయాలి' అని సూచించారు. అరటి, ఆయిల్‌పామ్, మిర్చి, కోకో వంటి పంటలకు ధరల సమస్య లేదని, రైతులకు మంచి ధర లభిస్తోందని అధికారులు సీఎంకు చెప్పగా, మామిడిని ప్రాసెసింగ్ యూనిట్లు కొనుగోలు చేసేలా చూడాలన్నారు. వచ్చే పంట కాలానికి 7.5 లక్షల టన్నుల యూరియా అందుబాటులో ఉందని అధికారులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. నాఫెడ్ నుంచి మినుములు, ఇతర వాణిజ్య పంటలు కొనుగోలు చేస్తున్నామని సమీక్షలో పాల్గొన్న వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు సీఎంకు తెలిపారు. ప్రీ మాన్సూన్ డ్రై స్పెల్ (పీఎండీఎస్) పథకం ద్వారా తక్కువ యూరియా వినియోగానికి ఇచ్చే ప్రోత్సాహకంపై కేంద్రంతో మాట్లాడాలని మంత్రి, అధికారులకు సీఎం సూచించారు.

## అమరావతిలో 500 పడకల సామర్థ్యంతో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి

**క్రైం కౌంటర్ న్యూస్ మే 07:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి వైద్య రంగంలో మరో భారీ మైలురాయిని అధిగమించింది. ప్రజారాజధానిలో అత్యాధునిక వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చే లక్ష్యంతో ప్రముఖ వైద్య సంస్థ కృష్ణా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ తన శాఖను ఏర్పాటు చేయనుంది. దీనికి సంబంధించి ఏపీ సీఆర్‌డీఏ అధికారులతో కిమ్స్ యాజమాన్యం గురువారం అధికారికంగా లీజు ఒప్పందం కుదుర్చుకుంది. నిడమర్రులో 2 ఎకరాల కేటాయింపుఅమరావతిలోని మంగళగిరి మండలం, నిడమర్రు రెవెన్యూ గ్రామ పరిధిలో ఈ ఆసుపత్రి నిర్మాణానికి ఏపీ సీఆర్‌డీఏ 2 ఎకరాల భూమిని లీజు ప్రాతిపదికన కేటాయించింది. ఈ ఒప్పంద పత్రాలపై సీఆర్‌డీఏ తరపున జాయింట్ డైరెక్టర్ (ఎస్టేట్స్) జుబిన్ చిరాన్ రాయ్ సంతకం చేసి, కిమ్స్ ప్రతినిధులకు పత్రాలను అందజేశారు.

ఆసుపత్రి ప్రత్యేకతలు:మొత్తం 500 పడకలతో ఈ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించనున్నారు. గుండె సంబంధిత వ్యాధులు, న్యూరో సర్జరీ, నెఫ్రాలజీ వంటి అన్ని రకాల కీలక విభాగాల్లో అత్యాధునిక వైద్య సేవలు ఇక్కడ అందుబాటులోకి రానున్నాయి. ఈ ఆసుపత్రి ఏర్పాటుతో అమరావతి రాజధాని ప్రాంత ప్రజలకే కాకుండా, పరిసర జిల్లాల ప్రజలకు కూడా అత్యున్నత ప్రమాణాలతో కూడిన కార్పొరేట్ వైద్యం చేరువ కానుంది. కాగా, రాజధానిలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు, వైద్య, విద్యా రంగాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. ఇప్పటికే పలు జాతీయ స్థాయి విద్యా సంస్థలు ఇక్కడ కొలువుదీరగా, ఇప్పుడు కిమ్స్ వంటి దిగ్గజ ఆసుపత్రి రాకతో అమరావతి హెల్త్ హబ్‌గా మారుతుందని అధికారులు భావిస్తున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా స్థానికులకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కూడా లభించనున్నాయి.

# సినిమా



## తాను ఇటీవల చూసి బెస్ట్ మూవీస్ ఏంటో చెప్పిన రవిబాబు..

ప్రముఖ నటుడు, దర్శకుడు రవిబాబు ఇటీవల ఒక ఇంటర్వ్యూలో భారతీయ చలనచిత్ర రంగంపై తన లోతైన విశ్లేషణను పంచుకున్నారు. ముఖ్యంగా హిందీ, తెలుగు సినిమాల మధ్య ఉన్న వ్యత్యాసాలను, ప్రస్తుత జనరేషన్ జీ ప్రేక్షకులను ఆకర్షించడంలో చిత్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న సవాళ్లను ఆయన వివరించారు. రవిబాబు ఇటీవల చూసిన హిందీ చిత్రాలైన చావా, దురందర్ సినిమాలను ఎంతగానో ప్రశంసించారు. ఈ సినిమాలు తమ కథనాన్ని, విజువల్స్‌ను నిజాయితీగా నమ్మి, రియలిస్టిక్‌గా జనానికి చేరువ చేయడానికి ప్రయత్నించాయని ఆయన అన్నారు. ముఖ్యంగా ఈ చిత్రాలలో నటీనటుల ప్రదర్శనలు అద్భుతంగా ఉన్నాయని ఆయన కొనియాడారు. కష్టపడి, పకడ్బందీగా తీసిన సినిమాలు అని ఆయన అభివర్ణించారు. అయితే, తెలుగు చిత్ర పరిశ్రమలో అలాంటి ప్రయత్నాలు అంతగా కనిపించడం లేదని రవిబాబు నిరాశ వ్యక్తం చేశారు. మనవాళ్లు అంత ఎఫర్ట్ పెట్టడం లేదని ఆయన అభిప్రాయపడ్డారు.ప్రస్తుత తరం యువతను ఉద్దేశించి "జనరేషన్ జీ" అంటూ, ఈ తరం మారిపోయిందని, వారికి నచ్చే సినిమాలు వేరుగా ఉండవచ్చని ఒక ప్రశ్నను లేవనెత్తారు. అయితే, మంచి కథ ఉంటే అందరూ చూస్తారని, అది కి మాత్రమే కాదని ఆయన స్పష్టం చేశారు. ని రవిబాబు "డిస్‌కనెక్టెడ్ జనరేషన్"గా అభివర్ణించారు. ఫోన్లలోనే ఎక్కువ సమయం గడుపుతారని, ప్రపంచంతో సంబంధాలు తక్కువని ఆయన సూచించారు. దీనికి ఉదాహరణగా, రోడ్డుపై ఆటో మొరాయించి ఓ వృద్ధుడైన డ్రైవర్ కష్టపడుతుంటే, పక్కనే ఉన్న ఒక యువతి ఫోన్‌లో నిమగ్నమై, సహాయం చేయాలనే ఆలోచన కూడా లేకుండా స్క్రోల్ చేస్తూ కూర్చున్న సంఘటనను ఆయన గుర్తు చేసుకున్నారు. అయినప్పటికీ, ఆశ్చర్యకరంగా, మిలీనియల్స్ లేదా  పాపులేషన్ కంటే తరం వారే సినిమాలకు ఎక్కువ వెళ్తున్నారని గణాంకాలు సూచిస్తున్నాయని ఆయన వెల్లడించారు. కానీ తెలుగులో మనం  కోసం సినిమాలు తీయడం లేదని, ఇంకా 80లు, 90ల నాటి చిత్రాలనే అందిస్తున్నామని ఆయన అన్నారు.

తన కెరీర్‌లోని సినిమా అల్లరి తర్వాత వచ్చిన సోగ్గాడుపై అప్పట్లో విపరీతమైన అంచనాలు ఉండేవని రవిబాబు గుర్తు చేసుకున్నారు. ఈ చిత్రం పాటలు హిట్ అవ్వడం, మంచి కాంబినేషన్ కుదరడం వంటి అంశాలు సినిమాకు కలిసొచ్చాయన్నారు. సోగ్గాడు ప్రేక్షకుల అంచనాలను నిరాశపరచలేదని, విడుదలైన మొదటి వారంలోనే బడ్జెట్‌ను రికవర్ చేసుకుని గొప్ప ఓపెనింగ్ సాధించిందని తెలిపారు. ఈ సినిమా తర్వాత, దీనిని కాపీ కొట్టి అజబ్ ప్రేమ్ కీ గజబ్ కహానీ పేరుతో హిందీలో తమ అనుమతి లేకుండా రీమేక్ చేశారని ఆయన వెల్లడించారు. 2004-05 కాలంలో కాపీరైట్ చట్టాలు ఇప్పుడున్నంత బలంగా లేకపోవడంతో తాము పెద్దగా పట్టించుకోలేదని ఆయన వివరించారు. తన చిత్రాలైన లడ్డు బాబు, అదుగో గురించి అడిగినప్పుడు, ఆయన ఏ సినిమా పట్ల బాధపడలేదని బదులిచ్చారు. ప్రతి చిత్రం తనకొక లెర్నింగ్ ఎక్స్‌పీరియన్స్ అని, అవి జీవితంలో ఎన్నో విషయాలు నేర్పాయని ఆయన అన్నారు. జీవితం అంటే తప్పులు చేయడం, వాటి నుండి నేర్చుకోవడం, కొత్త తప్పులు చేయడం, మళ్ళీ నేర్చుకోవడం అనే చక్రాన్ని పోలి ఉంటుందని ఆయన నమ్మారు. సినిమా రంగంలో కూడా ఇదే సూత్రం వర్తిస్తుందని ఆయన స్పష్టం చేశారు. తాను చేసిన ప్రతి సినిమా ప్రక్రియను ఎంజాయ్ చేశానని, ఎటువంటి విచారం లేదని రవిబాబు పేర్కొన్నారు. అల్లరి నరేష్‌తో తన ప్రస్తుత సంబంధాల గురించి అడగగా, ఆయనను ఈ మధ్య కాలంలో కలవలేదని రవిబాబు చెప్పారు. గతంలో లడ్డూ బాబు సినిమా కోసం నరేష్ ఒక పాత్ర కోసం చాలా కష్టపడ్డారని గుర్తు చేసుకున్నారు. ప్రత్యేకంగా ప్రోస్థెటిక్ మేకప్ వేసుకున్నప్పుడు అది మన వాతావరణానికి అనుకూలంగా ఉండదని, లోపల చెమట పట్టి చర్మం చిరాకు పెడుతుందని వివరించారు.



# పుచ్చకాయ తిన్న తర్వాత వీటిని అస్సలు తినొద్దు.

ఎండలు మండిపోతున్న వేళ.. దాహార్తిని తీర్చుకోవడానికి మనమందరం పుచ్చకాయను ఆశ్రయిస్తాం. ఇది కేవలం దాహాన్ని తీర్చడమే కాకుండా శరీరానికి కావాల్సిన పోషకాలను అందిస్తుంది. పుచ్చకాయకు ఆ ఎరుపు రంగుని ఇచ్చే ఈ సమ్మేళనం ఒక శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్. ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. క్యాన్సర్ కణాలతో పోరాడుతుంది. ఇది రక్తనాళాలను వ్యాకోచింపజేసి, రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. దీనివల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. రోగనిరోధక శక్తిని పెంచే విటమిన్ సి, కంటి చూపును మెరుగుపరిచే విటమిన్ ఎ ఇందులో పుష్కలంగా ఉన్నాయి. పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు ఎండలో అలసిపోయిన శరీరానికి తక్షణ శక్తిని ఇస్తాయి. కానీ పుచ్చకాయను కొన్ని రకాల ఆహార పదార్థాలతో కలిపి తీసుకోవడం వల్ల జీర్ణక్రియ అస్తవ్యస్తమై, తీవ్రమైన కడుపు నొప్పులు వచ్చే అవకాశం ఉందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.పుచ్చకాయతో పాటు ఈ 4 ఆహారాలు అస్సలు వద్దు

పాలు -- పాల ఉత్పత్తులు

పుచ్చకాయ తిన్న వెంటనే పాలు తాగడం లేదా పెరుగు తీసుకోవడం చాలా ప్రమాదకరం. పుచ్చకాయలోని నీటి శాతం జీర్ణ రసాలను పలుచబరుస్తుంది. పాలు జీర్ణం కావడానికి ప్రత్యేకమైన ఎంజైమ్‌లు కావాలి. ఈ రెండింటి కలయిక వల్ల కడుపులో గ్యాస్, ఉబ్బరం లేదా వాంతులు వచ్చే అవకాశం ఉంటుంది.

అధిక ప్రోటీన్ కలిగిన ఆహారాలు

పుచ్చకాయ చాలా వేగంగా జీర్ణమవుతుంది. కానీ మాంసం, గుడ్లు వంటి ప్రోటీన్ ఆహారాలు జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. ఇవి రెండూ ఒకేసారి కడుపులోకి వెళ్తే, పుచ్చకాయలోని ఫ్రక్టోజ్ పులిసిపోయి జీర్ణ వ్యవస్థపై భారం పడుతుంది.

వేయించిన -- నూనె పదార్థాలు

నూనెలో వేయించిన స్నాక్స్ తింటూ పుచ్చకాయను ముక్కలుగా తీసుకోవడం మంచిది కాదు. నూనెలోని కొవ్వును విచ్ఛిన్నం చేసే ప్రక్రియకు పుచ్చకాయలోని నీటి శాతం ఆటంకం కలిగిస్తుంది. దీనివల్ల అజీర్ణం మరియు కడుపులో బరువుగా అనిపించడం వంటి సమస్యలు వస్తాయి.

సిట్రస్ పండ్లు

పుచ్చకాయ క్షార స్వభావాన్ని కలిగి ఉంటుంది. నారింజ, నిమ్మ వంటివి ఆమ్ల స్వభావాన్ని కలిగి ఉంటాయి. ఈ రెండు విరుద్ధ స్వభావాలు కలిగిన పండ్లను ఒకేసారి తినడం వల్ల కడుపులోని జీూం స్థాయి దెబ్బతిని అసిడిటీకి దారితీస్తుంది.



పుచ్చకాయ వల్ల కలిగే మేలు ఇదీ..

నియమాలను పాటిస్తూ పుచ్చకాయ తింటే కలిగే ప్రయోజనాలు అన్నీ ఇన్నీ కావు..

హైడ్రేషన్: ఎండదెబ్బ తగలకుండా శరీరాన్ని తేమగా ఉంచుతుంది.

రక్తపోటు నియంత్రణ: ఇందులో ఉండే లైకోపీన్ రక్తపోటును అదుపులో ఉంచుతుంది.

చర్మ సౌందర్యం: విటమిన్ ఎ, సి చర్మాన్ని మెరిసేలా చేస్తాయి, జుట్టు ఎదుగుదలకు తోడ్పడతాయి.

కండరాల ఉపశమనం: వర్కవుట్స్ తర్వాత పుచ్చకాయ రసం తాగితే కండరాల నొప్పులు తగ్గుతాయి.

జాగ్రత్తలు

పుచ్చకాయ తిన్న తర్వాత కనీసం 30 నుండి 45 నిమిషాల వరకు నీరు తాగకూడదు. రాత్రి పడుకునే ముందు పుచ్చకాయ తినడం మానుకోవాలి, ఎందుకంటే ఇందులోని నీటి శాతం వల్ల మాటిమాటికీ మూత్ర విసర్జనకు వెళ్లాల్సి వచ్చి నిద్రకు ఆటంకం కలుగుతుంది.

(గమనిక : ఈ కథనంలో అందించిన సమాచారం కేవలం మీ అవగాహన కోసం మాత్రమే. ఇందులో పేర్కొన్న ఆహార నియమాలు వివిధ అధ్యయనాలు, నిపుణుల అభిప్రాయాల ఆధారంగా ఇవ్వడం జరిగింది. వీటిని పాటించే ముందు వైద్యులను సంప్రదించడం ఉత్తమం.)

# ఎండాకాలంలో చెరుకు రసం తాగే ముందు ఈ నిజాలు తెలుసుకోండి.



సూర్యుడు నిప్పులు చెరుగుతున్న వేళ.. దాహంతో అల్లాడిపోయే బాటసారులకు రోడ్డు పక్కన ఉండే చెరకు రసం దుకాణాలు ఒక ఆశ్రయంలా కనిపిస్తాయి. కేవలం రూ. 20-30లకే లభించే ఈ ప్రకృతి పానీయం తక్షణ శక్తిని ఇస్తుందనడంలో సందేహం లేదు. అయితే మనం సహజమైనదిగా భావించే ఈ జ్యూస్.. అపరిశుభ్రమైన తయారీ పద్ధతుల వల్ల ప్రాణాంతక వ్యాధులకు కేంద్రంగా మారుతోందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. చెరకు రసం సహజ సిద్ధమైనదే అయినప్పటికీ, అందులో చక్కెర శాతం చాలా ఎక్కువ. ముఖ్యంగా చెరకు నుండి పీచును పూర్తిగా తొలగించి కేవలం రసాన్ని మాత్రమే తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరుగుతాయి. ఇది ఇన్సులిన్ నిరోధకతకు దారితీస్తుంది. మధుమేహ రోగులు, ఫ్యాటీ లివర్, అధిక బరువు సమస్య ఉన్నవారు దీనికి దూరంగా ఉండటమే ఉత్తమం.అపరిశుభ్రత.. రోగాల పుట్ట

రోడ్డు పక్కన ఉండే దుకాణాల్లో రసాన్ని తీసే విధానం తరచుగా వ్యాధులకు ఆహ్వానం పలుకుతోంది:

కలుషితమైన ఐస్: జ్యూస్‌ను చల్లబరచడానికి వాడే ఐస్ గడ్డలను ఏ నీటితో తయారు చేస్తున్నారో ఎవరికీ తెలియదు. కలుషిత నీటి వల్ల టైఫాయిడ్, కలరా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది.

యంత్రాల నిర్వహణ: చెరకు రసం తీసే యంత్రాలను సరిగ్గా శుభ్రం చేయకపోతే, అందులో బ్యాక్టీరియా, వైరస్‌లు తిష్ట వేస్తాయి.

లివర్ ఇన్ఫెక్షన్లు: అపరిశుభ్ర వాతావరణంలో తయారైన జ్యూస్ తాగడం వల్ల హెపటైటిస్ ఎ (కామెర్లు) సోకే ప్రమాదం ఎక్కువగా ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

ప్రయోజనాలు లేకపోలేదు.. కానీ

పరిశుభ్రంగా తయారు చేసిన చెరకు రసం వల్ల లాభాలు కూడా ఉన్నాయి..

తక్షణ శక్తి: ఇందులోని సహజ చక్కెరలు శరీరానికి వెంటనే గ్లూకోజ్ అందిస్తాయి.

లివర్ హెల్త్: ఆయుర్వేదం ప్రకారం, కామెర్లు ఉన్నవారికి కాలేయ పనితీరు మెరుగుపరచడంలో ఇది తోడ్పడుతుంది.

డీహైడ్రేషన్: వేసవిలో కోల్పోయిన లవణాలను భర్తీ చేస్తుంది.

సురక్షితంగా తాగాలంటే ఈ జాగ్రత్తలు పాటించండి

ఐస్ వద్దు: వీలైనంత వరకు జ్యూస్‌ను ఐస్ లేకుండానే తాగండి. తద్వారా కలుషిత నీటి ముప్పును తప్పించుకోవచ్చు.

పరిశుభ్రత చూడండి: యంత్రం, చెరకు గడలు మరియు గ్లాసులు శుభ్రంగా ఉన్నాయో లేదో గమనించండి. ఈగలు వాలిన చోట అస్సలు తాగకండి.

కోసిన వెంటనే తాగాలి: చెరకు రసం తీసిన 15 నిమిషాల లోపే తాగేయాలి. నిల్వ ఉంటే అది ఆక్సీకరణం చెంది విషపూరితంగా మారే అవకాశం ఉంది.

అప్పుడప్పుడు మాత్రమే: దీన్ని రోజువారీ అలవాటుగా కాకుండా, అప్పుడప్పుడు మాత్రమే తీసుకుంటే మంచిది.

(గమనిక : ఈ కథనంలో అందించిన సమాచారం కేవలం మీ అవగాహన కోసం మాత్రమే. ఇందులో పేర్కొన్న ఆహార నియమాలు వివిధ అధ్యయనాలు, నిపుణుల అభిప్రాయాల ఆధారంగా ఇవ్వడం జరిగింది. వీటిని పాటించే ముందు వైద్యులను సంప్రదించడం ఉత్తమం.)

# ఉప్పల్ గడ్డ.. హైదరాబాద్ అడ్డా..


ఐపీఎల్ 2026 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్  జైత్రయాత్ర కొనసాగుతోంది. బుధవారం పంజాబ్ కింగ్స్‌తో జరిగిన ఉత్కంఠభరిత పోరులో 33 పరుగుల తేడాతో విజయం సాధించిన ఆరెంజ్ ఆర్మీ, పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకోవడమే కాకుండా ప్రపంచ క్రికెట్‌లోనే ఎవరికీ సాధ్యం కాని ఒక అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకుంది. సొంత మైదానమైన ఉప్పల్ స్టేడియంలో పంజాబ్‌పై వరుసగా విజయం సాధిస్తూ చరిత్ర సృష్టించింది. హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గెలుపుతో ఎస్‌ఆర్‌హెచ్ ఒక చారిత్రాత్మక రికార్డును నెలకొల్పింది. ఒకే వేదికపై ఒక నిర్దిష్ట జట్టుపై వరుసగా అత్యధిక విజయాలు సాధించిన జట్టుగా నిలిచింది. 2015 నుంచి 2026 వరకు హైదరాబాద్‌లో పంజాబ్ మీద ఎస్‌ఆర్‌హెచ్ వరుసగా 9 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. ఇంతకుముందు ఈ రికార్డు చెన్నై సూపర్ కింగ్స్  పేరిట ఉండేది. చెన్నైలోని చెపాక్ స్టేడియంలో ఆర్‌సీబీపై వరుసగా 8 సార్లు గెలిచిన సీఎస్‌కే రికార్డును ఇప్పుడు హైదరాబాద్ చెరిపేసింది.

ఒకే జట్టుపై 10 విజయాలు సాధించిన రెండో టీమ్

మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. ఒకే స్టేడియంలో ఒక జట్టుపై 10 లేదా అంతకంటే ఎక్కువ మ్యాచ్‌లు గెలిచిన రెండో జట్టుగా కూడా ఎస్‌ఆర్‌హెచ్ నిలిచింది. వాంఖడే స్టేడియంలో కోల్‌కతా నైట్ రైడర్స్ మీద ముంబై ఇండియన్స్ 11 సార్లు గెలిచి మొదటి స్థానంలో ఉండగా, హైదరాబాద్ గడ్డపై పంజాబ్‌ను 10 సార్లు ఓడించి ఎస్‌ఆర్‌హెచ్ రెండో స్థానంలో నిలిచింది. ఈ విజయంతో సన్‌రైజర్స్ ఖాతాలో ఇప్పుడు 14 పాయింట్లు చేరాయి, దీనితో వారు పాయింట్ల పట్టికలో నంబర్ 1 స్థానానికి చేరుకున్నారు.

క్లాసెన్, ఇషాన్ కిషన్ పరుగుల సునామీ

ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ భారీ స్కోరు సాధించింది.



హెన్రిచ్ క్లాసెన్ (69), ఇషాన్ కిషన్ (55) మెరుపు హాఫ్ సెంచరీలతో విరుచుకుపడ్డారు. ఓపెనర్లు ట్రావిస్ హెడ్ (38), అభిషేక్ శర్మ (35) కేవలం 3.3 ఓవర్లలోనే 54 పరుగులు జోడించి అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చారు. దీనితో ఎస్‌ఆర్‌హెచ్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 235 పరుగుల భారీ స్కోరును బోర్డుపై ఉంచింది. పంజాబ్ బౌలర్లను హైదరాబాద్ బ్యాటర్లు ఊచకోత కోశారు.

కూపర్ కానోలీ ఒంటరి పోరాటం వృథా 236 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన పంజాబ్ కింగ్స్ ఆరంభంలోనే తడబడింది. కేవలం 3.2 ఓవర్లకే 23 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. అయితే పంజాబ్ బ్యాటర్ కూపర్ కానోలీ అద్భుతమైన సెంచరీతో (59 బంతుల్లో 107 నాటౌట్) పోరాటం చేశాడు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:21-119 west ibrahimpatnam,krishna andhrapradesh 521456Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2844. Ph:9849707349 . email:kvp6858@gmail.com.